
నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 05, మార్చి 2025 | 16 పేజీలు





2 లో..

# కన్నుల విందుగా.. స్వామి వారి సేవ

**వటపత్రశాయి అలంకారంలో దర్శనం**

**యాదాద్రిలో వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు**

**ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు..**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల తేది.01032025 శనివారము నుండి తేది.11032025 మంగళవారము వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుతున్నాయి ఈ బ్రహ్మోత్సవములలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము ఉదయం గం.9.00లకు స్వామి వారు వటపత్రశాయి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు స్వామివారి ని వటపత్రశాయి అలంకారంలో అత్యంత సుందరంగా కనుల విందుగా అలంకరించి ఆలయ ప్రధానార్చకులు ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద పారాయణ నడుమ వేద పారాయణికులు స్వామి వారి పారాయణాల పటిస్తుండగా స్వామివారి సేవను ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించారు

యాదగిరిగుట్ట మార్చి 4 ప్రభాతవార్త:

ఆలయ తూర్పు రాజగోపురం ముందు స్వామి వారిని వేంచేపు చేసి ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీనరసింహ ఆచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చకులు స్వామివారి వైభవాన్ని వటపత్రశాయి అలంకార విశేషాలు భక్తులకు వివరించారు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని సేవిస్తూ తరించారు. వటపత్రశాయి అలంకార శేవ ప్రత్యేకత : భక్తులను





2 లో..

# రెవెన్యూ.. లీలలు

-వాళ్ళు తలుచుకుంటే సచ్చినోళ్ళనే బతికిస్తారు ..!

-బతికినోళ్ళనే చంపేస్తారు ...?

-లేని భూములను సృష్టింపు .. ఉన్న భూములు మాయం

-లొసుగులే రెవెన్యూ శాఖకు కనకవర్షం

-కూపీ లాగేందుకు సమాయత్తం అవుతున్న విజిలెన్స్ శాఖ

భువనగిరి, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లాలో తవ్విన కొద్ది రెవెన్యూ శాఖ అధికారుల లీలలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్న లీలలు విస్మయ పరుస్తున్నారు. లేని భూములను సృష్టించడం ఒక ఎత్తు అయితే ఉన్న భూములను మాయం చేయడంతో పాటు వాళ్ళు తలుచుకుంటే చచ్చిన వ్యక్తులను బతికిస్తారు. బతికి ఉన్నోళ్ళను చంపేస్తారు అనడానికి నిలువెత్తు నిదర్శనం యాదాద్రి భువనగిరి జిల్లాలోని గుండాల మండలంలో చోటు చేసుకుంటున్న వరుస సంఘటనలే గుండాల మండలంలో ఒక రైతు చనిపోతే బతికి ఉన్నట్లే రికార్డులు సృష్టించి దర్జాగా పట్టాల మార్పిడి చేసిన వ్యవహారం జిల్లా అధికార యంత్రాంగాన్ని కుదిపేసింది.

ఈ సంఘటన వరువకముందే ఇదే మండలంలోని నూనె గ్రామంలో కప్పెర రామ కృష్ణయ్య కు సంబంధం లేని వ్యక్తు తామే వరసులంటూ కొంతమంది తప్పు డు రికార్డులు సృష్టించి చైతి ద్వారా



16వ పేజీలో..

# ఉపాధి హామీ పనులు వద్ద తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్**



# ఆలస్యమైనా.. అనుమతి

2 లో..

**ప్రతి ప్రశ్నాపత్రానికి యూనిక్ సీరియల్ నెంబర్**

**హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్**

**పరీక్షల నిర్వహణలో సాంకేతిక నిఘా**

**హాల్ టికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా అనుమతి**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 118 పరీక్షా కేంద్రాలు**

**నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం**

**నిమిషం ఆలస్య నిబంధన వర్తించదు**

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా పరీక్షలను నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. సాంకేతిక నిఘా నీడలో పరీక్షలు జరగనున్నాయి. ఈసారి నిమిషం ఆలస్యం నిబంధన ఎత్తివేశారు. ఐదు నిమిషాలు ఆలస్యమైన అనుమతించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. 9.05 నిమిషాల వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ మేరకు సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొంతమేరకు విద్యార్థులకు ఉపశమనం కలుగుతుంది. రవాణా పరంగా ఇబ్బంది కలగకుండా పరీక్ష సమయానికి బస్సులను కూడా నడిపేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

ఈనెల 25 వరకు పరీక్షలు జరగనున్నాయి. గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవచ్చు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలను హైదరాబాద్ ఇంటర్ బోర్డులో కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేశారు. దీంతో అత్యంత జాగ్రత్తగా పరీక్షలను నడపాల్సి ఉంటుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ప్రతి పరీక్షా కేంద్రం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంది. ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్యలో ఓఎంఆర్

# కనుల విందుగా స్వామి వారి సేవ..

(మొదటి పేజీ తరువాయి..)

సంరక్షించడానికి స్వామివారు వివిధ అవతారములలో ఈ లోకములో అవతరించి భక్త కోటిని రక్షిస్తారని భక్తుల విశ్వసనీయమైన నమ్మకం వటపత్రశాయి అనగా మట్టి ఆకుపై పవళించిన పరమాత్మ యొక్క బాలముకుంద స్వరూపం. సృష్టికి పూర్వం సమస్త జగత్తులను తన ఉదరములో నిలుపుకుని కలారవిందముతో తన పదార విందమును ముఖారవిందములో నిలుపుకొని సమస్త చరాచర జంగమాత్మక ప్రకృతి స్వరూపములకు అమృత ధారలను కురిపించే అపూర్వ తత్త్వమే ఈ వటపత్రశాయి స్వరూపము.శ్రీ స్వామి వారు వటపత్రశాయి అలంకారములో భక్తులకు దర్శన భాగ్యం కలిగించుచూ సమస్త జగత్తును సంరక్షించు వాడను తానేనని ఈ అలంకార శేవలో స్వామి వారు తెలియజేయుచున్నాడు. సాయంకాల కార్యక్రమములు :హంస వాహన శేవ లో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారుసాయంకాలము 700 గంటలకు స్వామి వారిని హంస వాహన శేవ లో అలంకరించి తిరుమాడ వీధులలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవముగా ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.హంసవాహన సేవ ప్రత్యేకఅజ్ఞాన అంధకారములో ఉన్న లోకములకు జ్ఞాన ప్రకాశమును అందించుటకై పరమహంస అయిన స్వామి వారు హంసవాహనారూపుడై తిరు వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. హంస జ్ఞానానికి సంకేతము, ఆత్మ, అనాత్మ వివేక సూచకమైనది హంస. హంసస్తు భగవాన్ స్వయం అని ఉపనిషత్తులు సూచించుచున్నవి. హంస పరబ్రహ్మ స్వరూపమని, ప్రణవ స్వరూపమని, ఆచార్య స్వరూపమని అనేక రీతులలో మనకు ఈ హంస వాహనశేవ వివరించుచున్నది. హంస వాహనారూపుడైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని భక్తులు దర్శించిన అహంకారము తొలగి దాసోహం అను భావం కలుగుతుందని సేవ విశేషం..ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు :స్వామి వారి బ్రహ్మోత్సవములలో నిర్వహించు సాంస్కృతి కార్యక్రమములలో భాగంగా మంగళవారం శ్రీరామభక్త భజన మండలి, రాయగిరి వారిచే భజన నిర్వహించారు సాయిబాబా సేవా సమితి, రామంతాపూర్ వారిచే భజన నిర్వహించారు ఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళవాద్యం నిర్వహించారు ఆలయ ఆస్థానం విద్వాంసులు చే వైదిక ప్రార్థన నిర్వహించారు విజయకుమారాచార్య స్వామి , హైద్రాబాద్ వారిచే నృసింహ అవతార వైభవము వాహన సేవల గూర్చి ప్రవచనము ఉపన్యాసం నిర్వహించారు శ్రీమతి వేదవతి భాగవతారిణి , ఒంగోలు వారిచే సితారామ కళ్యాణము హరికథా గానము నిర్వహించారు. భువనగిరి నుండి సిరి కూచిపూడి నృత్యాలయం నిర్వహించారు, సి. హెచ్. రఘునందన్ , వేములవాడ వారిచే భక్తి సంగీతం నిర్వహించారు సాయంకాలము గం.6 00ల నుండి రాత్రి గం.900ల వరకు ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవ పెద్ది సురేష్ మరియు వారి బృందం ప్రముఖ సినీ నేపథ్య గాయకులచే భక్తి సంగీత విభావరి నిర్వహించారు.ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.

# రెవె“న్యూ” లీలలు

(మొదటి పేజీ తరువాయి..)

పట్టా చేసుకుని ఘటన వెలుగులోకి రావడంతో జిల్లా రెవెన్యూ శాఖలో పనిచేసే అక్రమార్కుల అధికారుల పనితీరుపై బరతం పట్టేందుకు జిల్లా కలెక్టర్ కూపీ లాగుతున్నారు. ఇదిలా ఉండగా ... లొసుగులనే రెవెన్యూ శాఖలో పనిచేసే కొంతమంది అధికారులకు కనకవర్షం కురిపిస్తున్నాయి. గుండాల మండలం రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే ఒక ఉద్యోగి ఏకంగా తహసిల్దార్‌నే తప్పుదారి పట్టించి తప్పుడు రిజిస్ట్రేషన్‌కు ప్రోత్సహించాడన్న ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ కన్నెర్ర చేస్తూ సమగ్ర విచారణకు ఆదేశించారు. లేని భూములను సృష్టించడంలో, ఉన్న భూములను రికార్డుల్లో మాయం చేయడంలో కొంతమంది రెవెన్యూ అధికారులు ఆరితేరారన్న ఆరోపణలు లేకపోలేదు. పౌరానికం మాయబజార్‌ను తలపిస్తున్న కొంతమంది రెవెన్యూ శాఖ అధికారుల లీలలపై తవ్విన కొద్ది వెలుగులోకి వస్తూనే ఉన్నాయి.

**లొసుగులే రెవెన్యూ శాఖకు ఆదాయ మార్గాలు**

శాఖ పరమైన రికార్డుల్లోని లొసులను ఆసరాగా చేసుకుని అడ్డగోలు సంపాదనకు జిల్లాల్లోని కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు తెగబడుతున్నారు. రోజుల తరబడి కార్యాలయాలలో కాలు మోపిన చెయ్యి తడపనిదే పనులను అవ్వని దుస్థితి నెలకొంది. డబ్బులు ఎందుకు ఇవ్వాలని ధైర్యం చేసి ఎవరైనా నిలదీస్తే లొసుగుల అస్త్రాలను ప్రయోగిస్తూ సమస్యలను పరిష్కరించకుండా చెప్పులు అరిగేలా తిప్పించుకుంటుంటున్నారు.

**-లేని భూములు సృష్టింపులు**

ఆలేరు మండలంలోని శ్రీనివాసపురంలో సర్వే నెంబర్ 76లో 10.27 ఎకరాలు గుంటల భూమికి బదులు 13 ఎకరాలు 37 గుంటలకు పెంచేశారు. అడ్డగూడూరు మండలం వెళ్ళేవి గ్రామంలో సర్వే నెంబర్ 273 ఐదు ఎకరాలు 22 గుంటల భూమికి 12 ఎకరాలు 39 గుంటలకు పెంచేశారు. దీంట్లో 7 ఎకరాలు 17 గుంటలకు భూములను పెంచేసి భూములకు సంబంధం లేని వ్యక్తుల పేరిట రికార్డులు పొందుపరిచారు. ఇదే గ్రామంలోని సర్వే నెంబర్ 405లో 7.18 ఎకరాలకు బదులు 11.38 ఎకరాలకు పెంచేశారు. ఇదే మండలంలోని రేపాక గ్రామంలో సర్వే 128 ఐదు ఎకరాలు 39 గుంటల భూమి ఉండాల్సి ఉండగా 13 ఎకరాలు 16 గుంటలకు పెంచేశారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సర్వే నెం.415లో 16.12 ఎకరాలకు బదులు 22 ఎకరాలు 29 గుంటలకు పెంచేశారు. గుండాల మండలం రామారం గ్రాంలో సర్వే నెంబర్ 135లలో 17 ఎకరాల 23 గుంటలకు బదులు 27.23 ఎకరాల విస్ణీరానికి పెంచే సి దర్జాగా పట్టాదారు పాస్‌పస్తులను జారీ చేశారన్న నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఒకే ఒక్క సర్వే నెంబర్‌లో ఏకరగా పది ఎకరాలు విస్తీరార్ణన్ని పెంచడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తుంది. రామన్నపేట మండలం నిదన్‌పల్లి గ్రామంలో 1466 ఎకరాల విస్తీర్ణం ఉండాల ఉండాల్సి ఉండగా 1533 ఎకరాల విస్తీర్ణానానికి పెంచేశారు. లేని భూములులను సృష్టిస్తూ దర్జాగా రెవెన్యూ రికార్డులను తప్పులు తడకలకు ఆధ్యం పోస్తున్నారన్న రెవెన్యూ అధికారుల పనితీరుకు ఇవి కొన్ని మంచి తునకలు మాత్రమే చనిపోయిఇన వ్యక్తు భూములను పట్టాల మార్చిడి చేసే సంబంధంలో కనీసం వారసత్వ ధృవీకరణ పత్రాలను పరిశీలించకండడానే కుటుంబాలుక సంబంధం లేని వ్యక్తులపై పట్టాల మార్పిడిరి చేస్తున్న వ్యఉత్తలతో పాటు లేని భూములను స్టిషించి అడ్డఒగోలుపట్టాలు మార్పిచి చేఇన అక్రమార్పులపవచారణ జరిపిస్తే మరిన్ని అవకతవకలు బయడపటే అవకాశాలు లేకపోలేదు.

# ఆలస్యమైనా అనుమతి

(మొదటి పేజీ తరువాయి..)

పత్రాన్ని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. తమకు ఇచ్చిన పత్రంపై వివరాలు సరిగా ఉన్నాయా లేవా చూసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులకు ఉంది. హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. స్కాన్ చేసి పరీక్షా కేంద్రం లొకేషన్ తెలుసుకోవచ్చు. ప్రశ్నాపత్రంపై సీరియల్ నెంబర్ ముద్రించారు. ఏ సంఖ్య పేపర్ ఏ విద్యార్థికి వెళ్తుందో సీరియల్ నెంబర్తో తెలుస్తుంది. ఒకవేళ ప్రశ్నాపత్రం బయటకు వచ్చిన వెంటనే ఏ పరీక్షా కేంద్రం ఏ విద్యార్థి ది ప్రశ్న పత్రం అవలీలగా తెలుసుకోవచ్చు. ప్రశ్న పత్రంలో ఏమైనా పొరపాట్లు ఉంటే పరీక్ష ప్రారంభమైన తర్వాత సవరించుకోవాలి. ఇన్విజిలేటర్లు విషయాన్ని చెబుతారు. ఈ క్రమంలో విద్యార్థులు సరిచేసుకుని సమాధానాలు రాయాల్సి ఉంటుంది. ఏ రకమైన చేతి గడియారాన్ని పెట్టుకొని విద్యార్థులు పరీక్షా కేంద్రానికి హాజరు కావద్దు. చేతి గడియారాలను నిషేధించారు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రంలోని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేశారు. ఒక్కో జిల్లాకు ఒక్కో స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 75 మంది సిబ్బంది పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తారు. సమస్యలుంటే బోర్డు కార్యాలయంలో హెల్ప్ లైన్ నెంబర్లు 9240205555 అందుబాటులో ఉంటుంది. ఈ నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చు. ఆందోళన ఒత్తిడి లాంటి సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కి ఫోన్ చేయాలని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం విద్యార్థులు 9,96,971 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ప్రథమ సంవత్సరం 4,88,448 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం 5,08,523 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 49 సెల్ఫ్ సెంటర్లు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇంటర్ బోర్డు వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి. హాల్ టికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా అనుమతిస్తారు. హాల్ టికెట్లపై సమాచారము వివరాలు తప్పుగా ఉంటే ఇంటర్ విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. ఓఎంఆర్ బార్కోడు సహా 24 పేజీల బుక్ లెట్ ఇస్తారు. అందులోనే సమాధానాలు రాయాలి. పరీక్ష సమయంలో విద్యార్థులకు సమయం తెలుసుకోవాలంటే ఇన్విజిలేటర్ను అడిగి తెలుసుకోవచ్చు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.16, 948 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ప్రథమ ద్వితీయ సంవత్సరంతో పాటు వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు కూడా పరీక్షలు రాయనున్నారు. జిల్లాలో 74 కళాశాలలకు సంబంధించి 16,948 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లాలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నల్లగొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.28, 722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలోని జిరాక్స్ ఇంటర్నెట్ సెంటర్స్ మూసివేయాలని లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయవద్దని 500 మీటర్ల వరకు ప్రజలు భూమి కూడా వద్దనే పోలీస్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నల్లగొండ జిల్లాలో కూడా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. ఆయా జిల్లాల ఎస్పీలు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.12, 558 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ మేరకు అధికారులు పకడ్బందీగా పరీక్షలను యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.

## జేఎన్టీయూహెచ్ పరీక్షా ఫలితాలలో ప్రియదర్శిని విద్యార్థినుల ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 4, ప్రభాతవార్త:**

జేఎన్టీయూహెచ్ సోమవారం విడుదల చేసిన ద్వితీయ తృతీయ సంవత్సర మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ప్రియదర్శినికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తృతీయ సంవత్సరం సి ఎస్ సి విభాగానికి చెందిన విద్యార్థినులు బోయినపల్లి త్రివేణి 9.25, తేజావత్ అరుణ 8.95, కల్లెపొగు మేఘన శ్రీ 8.8 ఏఐడీ విభాగానికి చెందిన రాసాల రితిక 9.05, మాడిపల్లి సుగంధిక 8.85, లక్ష్మీ శరణ్య పల్లెర్ల 8.7, సి ఎస్ ఎం విభాగానికి చెందిన షేక్ అయేషా అంజుమ్ 8.65, వడ్డే నిహారిక 8.55, ఈసీఈ విభాగానికి చెందిన మంజూష 8.8, మోనిక 8.75. ను కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ మా కళాశాల ఉన్నత విద్యా ప్రమాణాలను నిర్దేశించుకున్నామని, ప్రధానంగా గ్రామీణ మరియు ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యం నుండి విద్యార్థులు ఇక్కడికి వస్తారని, వారు తమ ఆశలు కలలను మాత్రమే కాకుండా, వారి కుటుంబాల ఆశలు కలలను కూడా సాధించే విధంగా కష్టపడాలని, ప్రతి విద్యార్థిలో నేర్చుకోవడం పట్ల మక్కువ కలిగి ఉండాలనే ఉత్సాహాన్ని నింపడం ద్వారా సమగ్రమైన నాణ్యమైన విద్యను అందించడానికి మేము మా వంతు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ కళాశాలకు చెందిన అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న వ్యక్తుల అరెస్టు

### కటకటాల్లో ఇరువురు రౌడీ షీటర్లు

### టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ వెల్లడి

క్రైమ్ ఖమ్మం మార్చి 4 ప్రభాతవార్త

గత కొంతకాలంగా నగరంలో పలు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ షీటర్లు నవీన్ మరో పాత నేరస్తుడు విజయ కుమారులను టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమైండర్ తరలించారు, ఇన్స్పెక్టర్ బొమ్మెర బాలకృష్ణ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, విజిబుల్ పోలీస్ సింగ్ లో భాగంగా సోమవారం టిఆర్ఎస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్ఎస్పీ కాలనీలో పోలీసులు పెట్రోలు చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను వెంటబడి పట్టుకున్నారు, ఈ సందర్భంగా వారిని విచారించగా ద్వారకా నగర్ ప్రాంతానికి చెందిన పాత నిందితులు నవీన్ విజయకుమార్ గుర్తించి అదుపులోకి తీసుకున్నారు, గత నెల తొమ్మిదో తేదీన ఎన్ఎస్పీ కాలనీలో స్కూటీపీ వెళుతున్న వ్యక్తిని ఆపి బెదిరించి బ్యాగులో ఉన్న రూమ్ 30000 నగదు దొంగిలించి పరారయ్యారు, అదేవిధంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవిరాజు నగర్ లో కూడా గత నెల 14వ తేదీ అర్ధరాత్రి మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి కళ్ళల్లో కారం చల్లి బ్యాగు లాక్కోవడానికి ప్రయత్నించారు. ఈ కేసులోని మొదట వ్యక్తి నవీన్ గత కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లపై గొడవలు సృష్టిస్తూసెటిల్మెంట్లు సెటిల్మెంట్లు చేస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ అనే కేసుల్లో నిందితులుగా ఉన్నాడు, వీటితోపాటు మరో రెండు అత్యాయత్నం కేసుల్లో కూడా సుమారు పది కేసుల్లో ఈ నిద్రగా ఉండి అప్పట్లో జైలుకు వెళ్లి బెయిల్ పై వచ్చాడు నిందితులిద్దరునీ అరెస్ట్ చేసి కోట్లు హాజరు పరచగారిమాండ్‌కు తరలించారని ఇన్స్పెక్టర్ తెలిపారు

# విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలి: మోటివేటర్ షఫీ

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 4:*






విద్యార్థులు చక్కగా భయం లేకుండా ఒక లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని మాస్టర్ మోటివేటర్ బ్రదర్ షఫీ విద్యార్థులకు సూచించారు. హా లియా మున్సిపాలిటీలో వి ఎస్ ఆర్ హై స్కూల్ లో వార్షి కోత్సవం మరియు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశ మునకు ముఖ్యఅతిథిగా మాస్టర్ మోటివేటర్ బ్రదర్ షఫీ హాజరై మాట్లా డారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు ప్రత్యక్షంగా మాట్లాడి వారిలో ఉన్న భయాలను తొలగించి వారి యొక్క లక్ష్యాన్ని నిర్దేశించారు. పాఠశాలను వ్యాపార ఆలోచనలతో కాకుండా విద్యని విద్యా సేవగా భావించి ఒక ఫ్యాషన్ గా నిర్వహిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటేశ్వర్లు అభినందించారు కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో తమ ఉనికిని కాపాడుకోవడానికి తమ భవిష్యత్తును నిర్మించు కోవడానికి ప్రతి వ్యక్తి కఠోరమైన శ్రమతోనే అది సాధ్యమవుతుందని తెలియ జేశారు. చదువు జ్ఞానంతో పాటు విలువలని, క్రమశిక్షణని నేర్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా శివర్ల గాయత్రి హాజరై విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదివితే ఆ చదివే వారి జీవితానికి మార్గం చూపిస్తుందని విద్య గొప్ప సంపదని ఆమె తెలిపారు దానిని ఎవరు దోచుకోలేరని విద్య భవిష్యత్తును కాపాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, గౌని రాజా రమేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మార్చి 04:*



మండల కేంద్రంలోని స్థానిక గ్రేట్ వే పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చాలా చక్కగా వివిధ రకాల ఉపాధ్యాయులుగా ఉన్నత అధికారులుగా ప్రజాప్రతి నిధులు గా చక్కగా ముస్తాబై వారు ఒక్కరోజు ఉపాధ్యాయ జీవితాన్ని నిర్వ హించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని సమాజ నిర్మాతలని అని పాఠశాల డైరెక్టర్ మరియు ప్రధాన ఆచార్యులు బ్రహ్మచారి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనేక రకాల పాత్రలను పోషించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ మరియు ఓపిక ఉండాలని విద్యార్థి దశ నుంచి ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని సూచించారు. నేటి సమాజంలో విద్యార్థులు కొన్నిచోట్ల చెడు వ్యసనాలకు బానిసలై చదువు దూరమవుతున్నారని వాటిని దూరంగా ఉండి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకరోజు ముఖ్యమంత్రిగా. జె. సిద్ధార్థ, విద్యాశాఖ మంత్రిగా అనుముల దీవ శ్రీ , ఎమ్మెల్యేగా జె. ఆంజనేయులు, పార్లమెంట్ సభ్యులుగా ఎస్. జయ రాజు, జిల్లా పరిషత్ చైర్మన్ గా ఆర్. బాలాజీ, జిల్లా కలెక్టర్ గా కె. తులసి, జిల్లా ఎస్పీగా ఎస్. శ్రీను, పాఠశాల కరస్పాండెంట్ గా మెండే గాయత్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా వి. అశోక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమంగా బోధన చేసిన మొట్టమొదటి ఐదుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వంగూరి శ్రీనివాస్, వెంకటరెడ్డి, షేక్ బషీర్, బూరం లింగస్వామి , రాజశేఖర్, సరిత, ఎన్. శోభ, సిహెచ్. మంజుల, మోక్షా రాణి, వహీదా బేగం, భాను సుల్తానా, రాధిక, బి. మంజుల, మల్లీశ్వరి, కల్పన, పీఈటీలు ప్రవీణ్ కుమార్, సిహెచ్. సింహాద్రి, లచ్చు నాయక్, నాగమ్మ సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మార్చి 04:*



మండల పరిధి తూటిపేట తండా గ్రామపంచాయతీ పరిధి, ఘాథ్ తండాలో తిరుమలగిరి సాగర్ మండల నమస్తే తెలంగాణ విలేఖరి మేగావత్ చత్రు నాయక్ నాయనమ్మ కీ"శే" మేగావత్ మంగమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొ న్ననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మేగావత్ మంగమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ తో పాటు భాష్యా నాయక్, సైదా నాయక్,రవి నాయక్, మోహన్ నాయక్,భోజ్యా నాయక్, రమేష్, సాయి, ముని నాయక్, రాందాస్, హాతి నాయక్,నాగరాజు, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 4:** గత వారం రోజుల క్రితం హాలియా మున్సిపాలిటీకి చెందిన సీనియర్ టైలర్ కొంగర రవి ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడడంతో కాలు విరిగింది. విషయం తెలుసుకున్న హాలియా టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14000 ఆర్థిక సహాయాన్ని కొంగరి రవికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రవిని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఐటి పాముల శ్రీనివాస్, సెక్రటరీ మునిసి యాదగిరి, గౌర వాధ్యక్షులు గడ్డం రమణయ్య, ఆదిమూల ఆంజనేయులు, కోశాధికారి ఐటి పాముల రాము, సలహాదారు గడ్డం కృష్ణ, చిట్టి మల్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ చారి, శంకర్, మంగయ్య, గడ్డం శీను, కరుణాకర్, చైతన్య నాయక్, పున్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**పెద్దవూర మార్చి 4 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. స్వపరి పాలనలో భాగంగా పాఠశాల విద్యార్థులే అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా. ఉపాధ్యాయులు వ్యవ్యవహరిస్తూ గ్రామంలోవిద్యార్థులు తీసిన ర్యాలీ అందరిని ఆకట్టుకున్నది ఈ కార్యక్రమంలోవిద్యార్థులుపలు హోదా లలో చక్కగా తమ విధులు నిర్వహించారు.సీఎంగా గణేష్, ఎమ్మెల్యేగా సంతోష్, డిఇఓగా పాప ,కలెక్టర్గా చైతన్య ,ఎంఈఓ లిఖిత, హెచ్ఎం శ్రీరామ్, ఉపాధ్యాయులుగా నికిత, కత్తి శివ సాయి రెడ్డి, కీర్తన, సుమేరా, ఫాతిమా ,లు వ్యవహరించారు ఈ సందర్భంగా పాఠశాల బీటీ తరి రాము మరియు ఉపాధ్యాయులు విద్యార్థి అధికారులను అభినందించి బహుమతులు అందచేశారు



# నేరాలు-దారుణాలు

## శుభలేఖలు పంచేందుకు వెళ్లి వ్యక్తి మృతి

*వలిగొండ మార్చి 4 ప్రభాతవార్త :*



తన కొడుకు పెళ్లి అంగు ఆర్భాటాలతో ఘనంగా చేయాలని శుభలేఖలు పంచేందుకు వెళ్లి రోడ్డ ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మంగళవారం మండలం లోని నాగారం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఆరూరు గ్రామానికి చెందిన బోగారం వెంకటయ్య(65) తన కుమారుని పెళ్లి పత్రికలు పంచేందుకుటిఎస్05ఎవి 4035 బైక్ పై గొల్నెపల్లి కి వెళుతుండగా మా ర్గమధ్యంలో నాగారం గ్రామ దుర్గమ్మ గుడి సమీపంలో భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై వెనుక నుండి వస్తున్న టిఎస్16టిబి7055 టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే చెందాడు. టిప్పర్ డ్రైవర్ ఆపకుండా వెళ్లి నాగారం గ్రామం మట్టి మైసమ్మ దేవాలయం వద్ద ఆపి పరారయ్యాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

*కొండమల్లేపల్లి,4మార్చి,ప్రభాతవార్త :*



అక్రమంగా పిడిఎస్ బియ్యం రవాణా చేస్తున్న మినీ డిసిఎం వాహనాన్ని పట్టుకున్నట్లు కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందన్న నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కేశ్య తండావద్ద ఎస్ఐ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా,మినీ డిసిఎంలో 60 బస్తాలు సుమారు 35 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను సోమ రామకృష్ణ,కాజా అబ్దుల్ రహమాన్,ఎండి మాజీద్ అనే వ్యక్తులు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.పిడిఎస్ రైస్,డిసిఎంను సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రామ్మూర్తి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

*పెద్దవూర మార్చి 4 ప్రభాతవార్త*



మండలంలోని పొట్టేవాని తండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా అయి పాఠశాల నిర్వహణ చక్కగా నిర్వ హించారు. విద్యార్థులు వివిధ హోదాలలో వారియొక్క అధికార విధులను చక్కగా నిర్వహించి అందరిని మంత్రముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా .రమవత్ మహేశ్వరి జిల్లా విద్యాధికారిగాను, రామవత్ కిషోర్ మండల విద్యాధికారిగాను,.బానావత్ సంగీత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగాను రామవత్ హర్షకుమారి పాఠశాల ప్రధానోపాధ్యాయులుగాను మరియు వంశీ .మధుమతి. మధుశ్రీ.సాయికుమార్.అర్జున్ గుగులోతు అంజలి .సాత్విక్ ఉపాధ్యా యులు గా తమ ఒకరోజు విధులను సమర్థవంతంగా నిర్వ హించినారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి గారు ఉపాధ్యాయులు పి సంధ్య. ద్రి గంగమ్మ గార్లు విద్యార్థులను అభినందించి బహుమతులను అందించారు

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం

నడిగూడెం, మార్చి 4, ప్రభాతవార్త: నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో 203 మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 207 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు చింతలపాటి వాణి, శ్రీధర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించమని వాటిలు విద్యార్థులు



పెట్టుకొని రావద్దని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మంచినీరు విద్యుత్తు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్స్ తప్పనిసరిగా తీసుకొని పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి గావించినట్లు తెలిపారు. పరీక్షలు సీసీ కెమెరాలు నడుమ నిఘా నీడలో జరుగుతాయి అన్నారు. ఇన్విజిలేటర్లకు పరీక్షల నిర్వహణకు సంబంధించి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. నేడు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము తెలుగు పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు అన్ని సిద్ధం చేశామన్నారు. తాసిల్దార్ సరిత మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారా అనే విషయమై ఆరా తీశారు. డిపార్ట్మెంట్ ఆఫీసర్లు రవి, రమేష్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

...... కోదాడ, మార్చి 4 ,ప్రభాతవార్త: లారీ డ్రైవర్లు తమ విధి నిర్వహణలో రోడ్డు భద్రత నియమాలను సక్రమంగా పాటించాలని కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం విధి నిర్వహణలో భాగంగా పట్టణానికి వచ్చిన ఆయన లారీ అసోసియేషన్ భవనంలో లారీ యజమానులతో, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారీ డ్రైవర్లు తగిన జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు నియమ నిబంధ నలను పాటించి ప్రమాద రహిత ప్రయాణాలు చేయాలని ఆయన సూచించారు ఈ సందర్భంగా లారీ యజమానులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా కోరుతూ పలు సమస్యలను ఆయనకు వివరించారు అనంతరం శ్రీనివాసరెడ్డిని కోదాడ ఎంవిఐ జిలాని లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు,



కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, యలమందల నరసయ్య, చంద్రమౌళి, బాబా, గన్నా లింగయ్య, దొంగరి సుధాకర్, కొల్లు ప్రసాద్,రఫీ, చంద్రశేఖర్ రెడ్డి, దొంగరి గోపి తదితరులు పాల్గొన్నారు.

# వరిలో అగ్గి తెగులు సుడిదోమ నివారణ చర్యలు పాటించాలి



మునగాల మార్చి 4 ప్రభాతవార్త

వరిలో అగ్గి తెగులు సుడిదోమ నివారణ చర్యలు చేపట్టాలని కోదాడ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య అన్నారు. మండల పరిధిలోని బారకత్ గూడెం ముకుందాపురం గ్రామంలోని వరి పొలాలను పరిశీలించారు. రైతులు పంట పొలాల్లో సుడిదోమా ఉదిరితే ఎక్కువగా ఉందన్నారు . సుడిదోమకు బుప్రోఫీజన్ లేక ఫైమెట్రోజెన్ దోమలు మందులు పిచికారి చేయాలన్నారు. అగ్గి తెగులు నివారణకు ట్రైసైకలాజోల్ లేక ఐసోప్రొథలిను మందును పిచికారి చేసి ఉధ్రిక్త తగ్గే విధంగా రైతు జాగ్రత్త పడినట్లయితే పంట నష్టపోకుండా ఉంటారన్నారు. ఆయన వెంట ఏఈవో బి రాజు వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్యతేజ ,భవాని, రేష్మ, నాగు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం మొక్కలను కాపాడాలి

మునగాల మార్చి 4 ప్రభాతవార్త



హరితహారం మొక్కలను గ్రీన్ షెడ్ ద్వారా కాపాడాలని డిప్యూటీ సీఈవో శిరీష అన్నారు. మండల పరిధిలోని బరాకది గూడెం గణపవరం గ్రామాల్లో హరితహారం మొక్కలను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం లో ఉపాధి హామీ కార్యదర్శిల కు సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు కల్పించడంలో ప్రణాళిక బద్దంగా కూలీలకు పనులు కల్పించాలన్నారు. వేసవికాలంలో హరితహారం మొక్కలకు రెండు పూటలా నీటిని పోయాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయవద్దు అన్నారు. ప్రతి గ్రామంలో వంద మంది కూలీలతో పనులు నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ సూచనలను జారీ చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీ ఓ శ్రీనివాసరావు ,మిషన్ భగీరథ ఎ ఈ అనిల్ , ఏపీవో శైలజ , ఈసీ కళ్యాణ్ టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీధర్ రెడ్డి శేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



మునగాల మార్చి 4 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జెడ్పి సీఈవో శిరీష అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలకు విద్యతోపాటు రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలి అన్నారు. విద్యార్థులు విద్య పట్ల కష్టంతో కాకుండా ఇష్టం చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత తదితరులు పాల్గొన్నారు.


## అర్హత లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు...

..కోదాడ , మార్చి 4, ప్రభాతవార్త:



అర్హత లేకుండా వైద్యం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యశాఖ అధికారి కోటా చలం అన్నారు. మండల పరిధి లోని రామాపురం గ్రామంలో గత కొంతకాలంగా శోకతాలి ఖాన్, డాక్టర్ గా చలామణి అవుతూ అనుమతి లేని బోర్డుతో ఆసుపత్రి నిర్వహిస్తూ ఎలాంటి ఉన్నతమైన అర్హతలు లేకున్నా అర్హతకు మించి వైద్యం చేస్తుండగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం టీం తో కలిసి తనిఖీ చేసారు. ఎక్కువ మోతాదులో స్టెరాయిడ్స్ వాడుతున్నట్లు గుర్తించి నిర్ధారించి క్లినిక్ సీజ్ చేశారు. ఆర్ఎంపీలు ఎక్కడైనా ఇలాంటి అర్హతకు మించి వైద్యం నిర్వహిస్తున్నట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాజియా, స్టాటిస్టికల్ ఆఫీసర్ వీరయ్య, డాక్టర్ మోనిక ఏఎస్ఐ జ్యోతి సఖి కన్సల్టెంట్ ఎలిశమ్మ, కార్తీక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడ



## పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



నడిగూడెం, మార్చి 4, ప్రభాతవార్త: మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థులు 100 మందికి మంగళవారం పరీక్షా ప్యాడ్స్ నడిగూడెం మండల ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు నూనె నాగన్న ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి దివ్వెల శ్రీనివాస్ ,వల్లాపురం ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అర్వపల్లి హనుమంతారావు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మొరిశెట్టి వెంకట రమణా రావు , రిటైర్డ్ ఎంఈఓ ఒరుగంటి రవి మోడల్ స్కూల్ ప్రిన్స్ పాల్ సాయి ఈశ్వరి ఆధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ సభ్యులను సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.


## జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి

నడిగూడెం, మార్చి 4, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాల్లో నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఎస్సై అజయ్ కుమార్ కోరారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిరాక్స్ సెంటర్లు తెరవద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షలు పకడ్బందీ నిర్వహణకు గాను బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు లక్ష్మయ్య మృతి

చిలుకూరు మార్చి 4 ప్రభాతవార్త.

చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు కోదారు లక్ష్మయ్య సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు పాఠశాల స్థాయి నుండి కబడ్డీ క్రీడాకారుడిగా చిలుకూరు గ్రామం నుంచి ఎన్నో టోర్నమెంటులలో మరియు వివిధ స్థాయిల కబడ్డీ పోటీలలో పాల్గొని జట్టు గెలుపుకు కీలక బాధ్యత వహించేవారని తోటి మిత్రు లు తెలిపారు ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు కబడ్డీ క్రీడాకారులు తదితరులు సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు



శ్రద్ధాంజలి

## రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలో పాల్గొన్న కె ఆర్ ఆర్ విద్యార్థులు.



కోదాడ, మార్చి 4, ప్రభాతవార్త: హైదరాబాదులోని ఇందిరా ప్రియదర్శిని కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి విజ్ఞాస పోటీలలో స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగపు విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ హద్స రాణి మంగళవారం తెలిపారు ఈ పోటీలలో రాష్ట్రస్థాయిలో 21 కళాశాల నుంచి పాల్గొన్నట్లు ఆమె తెలిపారు ఈ పోటీలలో తమ కళాశాలకు చెందిన ద్వి. అనిల్, గి. విజయ్ కుమార్, జు. చైతన్య, బి. రాకేష్,రి. వీరబాబు, విద్యార్థులు మరియు అధ్యాపకులు డాక్టర్ కే. సైదులు పాల్గొని ప్రశంస పత్రాలను అందుకున్నారన్నారు. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి జిజ్ఞాస పోటీలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చందా అప్పారావు మరియు అధ్యాపకులు అభినందించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తుర్కపల్లి ,మార్చి 4 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మర్యాల నరేష్ మరణించడంతో ఆయన కుటుంబానికి షా షా ప్రాపర్టీస్ ఎండి ఈశ్వర్ రెడ్డి మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గు మధుసూదన్ రెడ్డి , బూర్గు ఉపేందర్ రెడ్డి, బూర్గు చిన్న ఉపేందర్ రెడ్డి, నాగాయపల్లి శివరాములు ,గుజ్జుక మహేష్, జంగవాసు, సామల ప్రవీణ్, పాలకొల్లు మహేందర్రెడ్డి, రామకృష్ణ, కరుణాకర్ రెడ్డి, బూర్గు జితేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

# పాడి రైతుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి



రాజపేట, మార్చి 4 ప్రభాతవార్త.

పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మంగళవారం రాజపేట మదర్ డైరీ వద్ద నిరసన చేపట్టి రైతులతో కలిసి మదర్ డైరీ మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. ..ఈ సందర్భంగా సిపిఐ రాజపేట మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడుతూ మాట్లాడుతూ ఇప్పటికీ నాలుగు బిల్లులు పెండింగ్లో ఉండడం వలన రైతులకు ఇబ్బందిగా మారి అప్పులు చేసి పశువులకు దానా కొనుగోలు చేస్తున్నారు వారి కుటుంబాల పోషణ కొరకు పాలనే నమ్ముకుని ఉన్నటువంటి రైతులకు ఈటువంటి ఇబ్బందులు పెట్టడం సరైనది కాదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా కూడా మదర్ డైరీ లో పాలు పోస్తున్న రైతులందరికీ బకాయిలు వెంటనే చెల్లించాలని అదేవిధంగా పాల ఉత్పత్తిదారులకు వడ్డీ లేకుండా గేదెలను కొనుగోలు చేయడానికి రుణాలు ఇవ్వాలి సబ్సిడీపై పశువులకు దాన సప్లై చేయాలి డిమాండ్ చేసారు . మండలంలో పశువుల హాస్పిటల్ దగ్గర గ్రామానికి ఒక డాక్టర్ నీ కేటాయించాలి అలాగే ఇదివరకు ఇచ్చినట్టు 50 సబ్సిడీతో పశువుల మందులు సప్లై చేయాలన్నారు. పశువులకు గేదెలకు రైతులకు బీమా సౌకర్యం కల్పించాలని, బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఎలక్షన్లో ఇచ్చిన హామీ మేరకు ఇన్సెంటివ్ లీటర్ నాలుగు రూపాయలు చొప్పున బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాజపేట మండల అధ్యక్షుడు ఒగ్గు కర్ణాకర్ ఏఐటిసి మండల ప్రధాన కార్యదర్శి మూల పోచయ్య పాల్గొన్నారు.

# హలో పద్మశాలి చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

రాజపేట, మార్చి 4 ప్రభాతవా



ఈనెల 9న, హైదరాబాదు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభ జరుగుతున్న సందర్భంగా, మంగళవారం రాజాపేట మండల పద్మశాలి సమావేశంలో జిల్లా పద్మశాలి అధ్యక్షులు హాజరు అయి సభను విజయవంతం చేయాలని చిక్కా వెంకటేశం కోరుతూ ఆయన ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రచయిత భోగ హరినాథ్ మాట్లాడుతూ, తరతరాల నుంచి కులవృత్తియకు చేనేత వృత్తినే నమ్ముకుంటూ జీవిస్తూ, నూటికి 99 శాతం ఏ వంట భూములు లేకుండా ఉన్నటువంటి పద్మశాలీలకు జియో టాక్ ఉన్న చేనేత మొగ్గలవారికి సబ్సిడీ మరియు 50 సంవత్సరాలు ఉన్నవారికి పెన్షన్ అని గవర్నమెంట్ ప్రకటించడం కాకుండా, 50 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత కలిగిన ప్రతి పద మ్శాలీయునికి, రాష్ట్ర ప్రభుత్వం చేనేత గుర్తింపు కార్డు ఇచ్చి 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, మరియు పవర్ లూమ్స్ కు 10 ఆస్పర్ లోపు కరెంటు కు సిరిసిల్లలో పూర్తి సబ్సిడీ ఇచ్చిన విధంగా తెలంగాణ రాష్ట్ర మొత్తం పవర్ లూమ్స్ కు సిరిసిల్ల ప్యాకేజీని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉ పాధ్యక్షుడు బింగి వైకుంఠం, జిల్లా సెక్రటరీ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొద్దుల నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ గాదెపల్లి శ్రవణ్ కుమార్, మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీశైలం పెంట గోపాల్ ఆడెపు లక్ష్మీనారాయణ ఎక్కడ దేవి లక్ష్మయ్య సుంచు నారాయణ వెంకటేష్ ఆడెపు గణేష్ బీర బాలకృష్ణ శ్రీశైలం సకినాల శ్రీను గొట్టిపాముల సాయి కృష్ణ పాల్గొన్నారు.

# టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరు నర్సిరెడ్డిని సన్మానించిన గుంటి మధుసూదన్ రెడ్డి

రాజాపేట, మార్చి 4 ప్రభాతవార్త.



రాజాపేట మండలం జాల గ్రామ తాజా మాజీ సర్పంచి రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధ ుసూదన్ రెడ్డి మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి ని హైదరాబాద్ తన నివాసంలో కలిసి ప్రత్యేక శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర ్బంగా నన్నూరి నర్సిరెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. రాజాపేట మండలంతో ప్రత్యేక సంబంధాలు గల నన్నూరి నర్సిరెడ్డి తెలుగుదేశం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ టీటీడీ బోర్డు సభ్యులుగా నియమితులైన సందర్భంగా గుంటి మధుసూదన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.




# ఘనంగా విజయోత్సవ సంబరాలు

. తుర్కపల్లి, మార్చ్ 4 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రంలో పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి గెలుపొందడంతో పి ఆర్ టి యు శ్రేణులు విజయోత్సవ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మిఠాయిలను పంచి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు బల్ల ఉపేందర్ రావు మాట్లాడుతూ పిఆర్టియు సంఘ అభ్యర్థి గెలవడానికి కృషిచేసిన ప్రతి ఓటర్ కు, సంఘ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులకు, ఎన్నికల ఇన్చార్జి లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, సంఘం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా నెరవేర్చడంతో పాటు ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలపై తక్షణ కార్యాచరణ ప్రారంభించి ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ తప్పనిసరిగా ఇటు ఉపాధ్యాయుల, అటు ప్రభుత్వ బడుల పరిరక్షణకై కార్యాచరణ ఉంటుందని ,ఆ దిశగా రాష్ట్ర సంఘం, ఎమ్మెల్సీ కలిసి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలోమండల అధ్యక్షుడు బాశెట్టి విష్ణు, ప్రధాన కార్యదర్శి సంకేపల్లి సంపత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బుర్రి రామ్మోహన్, కాటబత్తిని అంజబాబు, మండల అసోసియేట్ అధ్యక్షులు గంధం శ్రీధర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ నీల రమేష్, మండల ఉపాధ్యక్షురాలు అరుణ,సంఘ సభ్యులు బండి మధుకర్, చింతలపూడి విశ్వేశ్వరరావు, ముసుకుల సుజాత, కట్కూరి సౌమ్య, పోరెడ్డి కవిత, రజిత వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందుబాటులో

ఆలేరు మార్చ్ 4 ప్రభాతవార్త



రైతులకు యూరియా అందుబాటులో ఉందని యూరియా సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేవని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు మంగళవారం ఆలేరు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తో కలిసి కలిసి తనిఖీ చేశారు ఎరువుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో ప్రతిరోజు యూరియా అమ్మకాలు ఈ పాస్ మిషన్ ద్వారా జరగాలని ,యాసంగి సీజన్ సరిపడా యూరియా ఇతర ఎరువులు రైతులకు అందుబాటులోఉన్నాయ,యూరియాసరఫరాలోఎటువంటి ఇబ్బందులులేవని అన్నార ఏ ఈ ఒనాగార్జున,పాకెర, శివ కుమాం రాజు, పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం

రాజాపేట, మార్చి 4 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరగనుండగా స్థానిక రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల కేంద్రానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెంట్ వేణు ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 86 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరం 126 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. విద్యార్థులందరు కూడా పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని చీఫ్ సూపరింటెంట్ వేణు ప్రసాద్ కోరారు.

# 14 నెలలుగా మోసం చేస్తూ పైసా నిధులు మంజూరు చేయని కాంగ్రెస్ సర్కార్

రాజాపేట, మార్చి 4 ప్రభాతవార్త.

కాంగ్రెస్ సర్కార్ 14 నెలలుగా మోసం చేస్తూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఖర్చు చేసిన సర్పంచుల బకాయి బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపేట మండలం జాల గ్రామ సర్పంచి, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి హైదరాబాద్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి గవర్నర్ మంత్రులు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి తమ బాధలను విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోవడంలేదని, హామీ ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని మాత్మ గాంధీ కన్నా గ్రామ స్వరాజ్యం ఇదేనా అని విమర్శించారు. ఇప్పటికైనా బకాయి సర్పంచుల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడాలని సర్పంచులు లేక గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శులు అవస్థలు ఎదుర్కొంటున్నారని గుంటి



మధుసూదన్ రెడ్డి చెప్పారు.




# ప్రణాళికలతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

...బూరుగు రవికుమార్

చింతపల్లి,4మార్చి,(ప్రభాతవార్త :

విద్యార్థులు ప్రణాళికలతో పది పరీక్షలకు సన్నద్ధం అయితే విజయం సాధ్యమని ప్రణవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బూరుగు రవికుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాయి సుమంగళి ఫంక్షన్ హాల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైనర్లు రామ్ కమల్ పూతం,సంధ్యారామ్,శరత్‌చంద్రలు హాజరై పది పరీక్షల్లో విజయం సాధించేందుకు కావాల్సిన మెలకువలు,ప్రేరణ కల్పించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారిలో ఉన్న భయాలను తొలగించి ,వారి లక్ష్యాలను నిర్దేశించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాటాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల సమయం దగ్గర పడిందని,సమయాన్ని వృధా చేయకుండా ప్రతి రోజు ప్రణాళికతో చదవాలని సూచించారు. సబ్జెక్టులవారిగా చదవడతోపాటు రైటింగ్ ప్రాక్టీస్ చేయాలన్నారు.ఈ ఏడాది మండలంలో సుమారు 586మంది విద్యార్థులు పదోతరగతి వార్షిక పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఎలాంటి జంకు లేకుండా పరీక్షలు రాసేలా సన్నద్ధం కావాలన్నారు.ప్రతి విద్యార్థి శ్రద్ధపెట్టి చదివి 10జిపి



మార్కులు సాధించేలా కృషి చేయాలని ,చింతపల్లి మండలాన్ని రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలబెట్టాలని కోరారు.చదువు జ్ఞానంతోపాటు విలువలను,క్రమశిక్షణను నేర్పిస్తుందని అన్నారు.విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదివితే ,ఆ చదువే వారి జీవితానికి మార్గం చూపిస్తుందని ,విద్య గొప్ప సంపదని తెలిపారు.దానిని ఎవరూ దోచుకోలేరని ,విద్య భవిష్యత్తును కాపాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో నీరుడు అంజయ్య,వివిద పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## దాతకు ఘనంగా సన్మానం

చండూరు,4మార్చి,(ప్రభాతవార్త :



చండూరు పట్టణంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తరగతి గోడల నిర్మాణానికి సహకరించిన దాత మంచుకొండ భిక్షమయ్యను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షపతి, నరేందర్, సాయి, శిరీష, సారమ్మ, విజయలక్ష్మి, ప్రమీల, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మంగమ్మ,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గందు శ్రీకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మర్రిగూడ,4మార్చి,(ప్రభాతవార్త :




మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జి.స్పందన,డిఈవోగా ఎం.చరణ్, ఎంఈవోగా లహరిక,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌గా సిహెచ్.గణేష్, కలెక్టర్‌గా మనశ్రీ,ఎమ్మెల్యేగా చరణ్ తేజ,ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా ఆర్.రాకేష్ వ్యవహరించారు. అదేవిధంగా ఉపాధ్యాయులుగా,తదితర పాత్రల్లో విద్యార్థులు తమ బాధ్యతలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈవో బిట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ శ్రీనివాస్,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు రేణుక ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డి గెలుపుపట్ల హర్షం

మర్రిగూడ,4మార్చి,(ప్రభాతవార్త :



పిఆర్‌టియు సంఘం బలపరిచిన అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మర్రిగూడ మండల పిఆర్‌టియు టిఎస్ హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా మంగళవారం ఉపాధ్యా యులంతా కలిసి భోజన విరామ సమయంలో మర్రిగూడ పాఠశాలలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకొని ఒకరినొకరు అభి నందనలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు పాల్వాయి వెంకట్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు,రాష్ట్ర బాధ్యులు బిట్టు శ్రీనివాస్,జిల్లా బాధ్యులు బాలాజీ నాయక్, లింగస్వామి, కరుణాకర్‌రెడ్డి, రాజు, సిరాజ్, దవతి, సవిత, సుమన,భాగ్యలక్ష్మి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుతో ఆపలేరు

నాంపల్లి,4మార్చి,(ప్రభాతవార్త :



అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరని ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు.హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు అంగన్‌వాడీ వర్కర్స్ వెళ్లకుండా వారిని ముంద స్తుగా అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు.చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న అంగన్వాడీ సిబ్బంది సరైన వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.వారిని ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు ఎదుళ్ల థెరిసా,కాసం వెంకటమ్మ,తదితరులు ఉన్నారు.

## యూత్ డిక్లరేషన్ హామీలన్ని అమలు చేయాలి

...డివైఎఫ్ఐ

కొండమల్లేపల్లి,4మార్చి,(ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో యువతకు ప్రాధాన్యత ఇచ్చి అధిక నిధులు కేటాయించాలని,యూత్ డిక్లరేషన్ హామీలన్నింటినీ అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఆ ఊసే ఎత్తడంలేదని అన్నారు.రాబోయే వార్షిక బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించాలని ,యువతకు ఉపాధి అవకాశాలకు వెయ్యి కోట్ల రూపాయలతో యూత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక నోటిఫికేషన్స్,పరీక్షల నిర్వహణకు అసెంబ్లీ వేదికగా ఫిబ్రవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటించినా, ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నియా మకాలు చేపట్టాలని, అంతవరకు ప్రతి నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ.4వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.యూత్ డిక్లరేషన్ హామీలన్ని అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్,పెద్ది శివ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మార్కండేయస్వామి బ్రహ్మోత్సవాలు

..ఎద్దుల శకటంపై స్వామి అమ్మవార్ల పట్టు వస్త్రాల తయారీ



**చండూరు,4మార్చి,ప్రభాతవార్త :** చండూరు మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనము, అంకురార్పణ, మంటపా రాధన, అగ్నిప్రతిష్ట, ధ్వజా రోహణ నిర్వహించారు.కళ్యాణ మహోత్సవంలో స్వామి అమ్మ వార్లకు ధరింపజేసే పట్టు వస్త్రాలను 50 జతల ఎద్దుల శకటంపై ఏర్పాటు చేసిన మగ్గంపై తయారు చేసి బ్రహ్మాండమైన ఊరేగింపు నిర్వ హించారు .ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.రాత్రి పార్వతి పర మేశ్వరుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్స వాలకు సహకరిస్తున్న వారందరికీ ఆలయ చైర్మన్ రావిరాల నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**నాంపల్లి,4మార్చి,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ఇంటర్ పరీక్షలు జరుగనుండగా, మండల కేంద్రంలో ప్రథమ సంవత్సరం47,ద్వితీయ సంవత్సరం 378మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రజనీకాంత్ మంగళవారం తెలిపారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8:30 పరీక్ష కేంద్రంకు చేరుకోవాలని 9 గంటలనుండి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని సెంటర్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పేర్కొన్నారు.



## సి ఎల్ బి మ్యాథ్స్ మరియు సైన్స్ ఒలంపియాడ్‌లో న్యూ విజన్ విద్యార్థులు ప్రభంజనం

*నకిరేకల్ (ప్రభాతవార్త) మార్చి 4*



సి ఎల్ బి మక్క లక్ష్మీబాయమ్మ స్టేట్ లెవెల్ మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ లో తమ స్కూల్ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారని స్థానిక న్యూ విజన్ పాఠశాల ప్రిన్సిపాల్ బి . అశోక్ కుమార్ తెలియజేశారు పదవ తరగతి విభాగంలో పా దూరి శ్రీనిధి స్టేట్ రెండో ర్యాంక్ ఏడో తరగతి విభాగంలో చందా చంద్రశ్రీ నందన్ స్టేట్ మూడో ర్యాంక్ . ఆరవ తరగతి విభాగంలో కంచర కుంట్ల సంప్రీతి స్టేట్ నాలుగో ర్యాంక్ . ఎనిమిదవ తరగతి విభాగంలో బానోతు మోహన్ స్టేట్ ఐదవ ర్యాంక్ . నాలుగవ తరగతి విభాగంలో టీ నక్షత్ర స్టేట్ ఆరో ర్యాంక్ మరియు తొమ్మిదవ తరగతి విభాగంలో ఏరుకొండ కృత్విక స్టేట్ ఏడవ ర్యాంకులు సాధించారని పోటీ పరీక్షల ఇంచార్జి కే రంజిత్ రెడ్డి తెలియజేశారు ఈ ర్యాంకర్లను ఉస్మానియా యూనివర్సిటీ లోని ప్రొఫెసర్ జి . రామ్ రెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ లో సి ఎల్ బి అవార్డు కౌన్సిల్ వారిచే బహుమతి మరియు షీల్డ్ లు సర్టిఫికెట్లతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ బి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో జరిగే ఐ ఐ టి తరగతులు మరియు కాంపిటీషన్ పరీక్షలపై నిత్యం జరిగే తరగతుల వల్లే ఇది ఇది సాధ్యమైందని ఇది మాకు చాలా గర్వకారణంగా ఉందని తెలియజేశారు

## నేటి నుండి సిపిఎం పోరుబాట

**చిట్యాల, మార్చి 4, (ప్రభాతవార్త)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి సిపిఎం పోరు బాట చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక కా, మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం నాడు జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై నేటి నుంచి గ్రామ, గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ఆందోళన, పోరాటా కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు.వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి ఎండిపోతున్న వరి పొలాలు, మంచి నీటి సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు వంటి తదితర సమస్యల పై సర్వే చేపట్టినట్లు చెప్పారు.సిపియం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, పార్టీ



సీనియర్ నాయకులు పామును గుళ్ళు అచ్చాలు, పార్టీ మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు,నెలికంటి నర్సింహా, ఐతరాజు యాదయ్య, వంద నరేష్, కోనేటి రాములు, కందగట్ల గణేష్,నకిరేకంటి రాములు, లింగస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా... స్వయంపాలనా దినోత్సవం



**చిట్యాల రూరల్, మార్చ్ 05, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు బోధన జరిపే స్వయం పాలనా దినోత్సవంను చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరెడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు ఒక్కరోజు హెచ్ఎం, అధికారులు, ఉపాధ్యాయులుగా వేషధారణలు వేసుకుని... బాధ్యతతో విధులు నిర్వహించడంతో అది చూసిన వారి తల్లి దండ్రులు ఆనందపడ్డారు. ఉపాధ్యాయులుగా మారిన పలువురు విద్యార్థులు సహచర విద్యార్థులకు పలు పాఠ్యాంశాలను బోధించి అందరినీ ఆకట్టు కున్నారు. హెచ్ఎంగా బి. అక్షిత, విద్యాశాఖ మంత్రిగా ఎ. సంజన, ప్రిన్సిపల్ సెక్రటరీగా జె. అఖిల, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గా బి. మోక్షిత, కలెక్టర్ గా బి. శ్రావణి, అదనపు కలెక్టర్ గా జి. రిషిక, జిల్లా విద్యాధికారిగా కె. శిరీష, ఉపవిద్యాధికారిగా ఎస్. అక్షిత, జడ్పీ సీఈవోగా జె. అక్షయ, డిప్యూటీ సీఈవోగా టి. వైష్ణవి, మండల విద్యాధికారిగా కె. శ్రీపల్లి, సర్పంచిగా ఆర్. ప్రసన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ గా బి. శృతి తమ పాత్రలకు తగిన విధంగా వ్యవహరించి, పాఠశాల తనిఖీలు, తరగతులను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ముగింపు సమావేశంలో ఆపాఠశాల హెచ్ఎం వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా తమ బాధ్యతలను నిర్వర్తించిన తీరును ఆయన కొనియాడారు. ఒక్కరోజు పోషించిన ఈపాత్రలను నిజ జీవితంలో సాకారం చేసుకునేలా కష్టపడాలని ఆయన సూచించారు. స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ తాము పోషించిన పాత్రలు ఎంత కష్టమైనవో ఒక్కరోజు అనుభవంలో తెలుసున్నామని అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు, పి. వెంకట్ రావు, అఫ్జల్ పరీఫ్, ఉప్పల పద్మ, జి. రాంరెడ్డి, ఎస్ వెంకటరమణ, పి. రేణుక పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రావాణాకు చెక్

### చెక్ పోస్టును ఏర్పాటు చేసిన పోలీసులు

### ఇసుక రావాణాదారులపై కఠిన చర్యలు – ఎస్పీ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త,మార్చి 4** అక్రమంగా ఇసుక రవాణాచేస్తే కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. మంగళవారం నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు మూసి పరివాహక ప్రాంతంలో ఇసుక రీచ్‌లను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.సోమవారం రెవెన్యూ సిబ్బందికి చిక్కినట్టే చిక్కి పరారైన ఇసుక అక్రమరవాణాదారుల ఉదంతం తరువాత ఆయన ఆ ప్రాంతాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అందరిలో హడలెత్తించారు.అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.మూసి పరివాహక ప్రాంతం నుండి అక్రమ ఇసుక రవాణాకు అడ్డు



కట్ట వేయడానికి అమ్మనబోలు వద్ద ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేయించారు. ప్రతి వాహనాల వివరాలు సేకరించి నోట్ చేసుకోవాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు.అక్రమ ఇసుక తరలించిన వారికి సహకరించినా కఠిన చర్యలు తప్పవు అని విషయాన్ని అవగాహన చేసుకుని పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

*నార్కట్‌పల్లి,(ప్రభాతవార్త) మార్చి 4*

మండలంలోని ఏపి లింగోటం గ్రామంలో నూతనంగా నిర్మించిన యాదవ్ కులస్థుల ఆరాధ్యదైవమైన పెద్దమ్మ తల్లి గుడి అభివృద్ధికి తన వంతు కానుకగా గర్భ గుడిలో బండలకు అయ్యే ఖర్చు రూ.65000/ రూపాయలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తండ సైదులు యాదవ్ సంఘం కులస్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పశుపతి ( మాజీ చెరువుగట్టు ఆలయ ధర్మ కర్త) , యాదవ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మంచినీటి ఎద్దడి పై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక మీద సమావేశం



**క్రేతపల్లి( నకిరేకల్) ప్రభాతవార్త మార్చి 4** కేతేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో రాబోవు వేసవి కాలం ను దృష్టిలో ఉంచుకొని మంచినీటి ఎద్దడి పై భవిషత్ కార్యాచరణ ప్రణాళిక తయారు చేయుట పై పంచాయతి కార్యదర్శులతో మరియు శిజాళీ అధికారులతో శ్రీ వి ప్రేమ్ కరణ్ రెడ్డి దినివి శ్రీ నల్లగొండ ప్రత్యేక సమావేశం నిర్వహించి రాబోవు 4 నెలలు నీటి ఎద్దడి రాకుండా గ్రామ పంచాయతి నిధులతో మోటర్ల రిపేర్ చేయించాలని , వాటర్ సమస్య ఎక్కువ ఉన్న దగ్గర ప్రైవేట్ మోటర్ లు బ్రీస్ట్ తీసుకోవాలని , కొత్త మోటర్ లు అవసరం అయితే జిల్లా కలెక్టర్ ద్వారా మంజూరు చేయిస్తామని జీ పి వారిగా మరియు నిబిళీ నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి కావాలని , నర్సరీ ల కు ష్రు వేయించాలని , ఉపాధి కూలీల సంఖ్య జి పి కి 100 దాటాలని సమీక్ష చేసినారు. ఈ సమావేశం లో శిశిడీవీ, శిశివీ, తినిని శిజాళీ సాయి కుమార్, తినిని గ్రిడ్ పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు

## మోతయ్యకు నివాళి... కుటుంబానికి పరామర్శ



**చిట్యాల రూరల్, మార్చ్ 05, ప్రభాతవార్త** :చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నాగంపల్లి కిషోర్ కుమార్ తండ్రి నాగంపల్లి మోతయ్య ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందగా మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మోతయ్య చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. బాధిత కుటుంబ సభ్యులను పరా మర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గుడిపాటి లక్ష్మీ నర్సింహా, మారగోని ఆంజనేయులు గౌడ్, జడల చిన్నమల్లయ్య, బట్టు అయిలేష్, కోనేటి యాదగిరి తదితరులు ఉన్నారు.

## కష్టంగా కాదు ఇష్టంగా వ్రాయండి

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త,మార్చి 4** సంవత్సరమంతా కష్టపడి చదివిన విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో,ఆత్మవిశ్వాసంతో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్‌మీడియేట్ పరీక్షల నేపధ్యంలో విద్యార్థులు సమయపాలనను పాటిస్తూ ఒత్తిడులకు లోను కాకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు వ్రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు శుభాకాంక్షలు అందజేశారు.అదే విధంగా ఆర్టీసి,ఆటో డ్రైవర్లు, తదితరులందరికీ పరీక్షలకు వెళ్ళే విద్యార్థులకు సహాయం చేయాలని కోరారు.పరీక్షా కేంద్రానికి చేరుకోడానికి ఆఖరి నిమిషం లో హడావిడి పడకుండా ముందుగానే అక్కడికి చేరుకుని ఎటు వంటి ఇబ్బందులు పడకుండా పరీక్షలకు హాజరుకావాలని సూచించారు.

## నల్గొండ జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలను పరిశీలించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రభాతవార్త మార్చి 4

నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి వద్ద ఉన్న విపస్య పాఠశాల ,అలాగే మీర్ బాగ్ కాలనీలో ఉన్న నల్గొండ పబ్లిక్ పాఠశాలల్లో నీట్ పరీక్ష కేంద్రాల ఏర్పాటుకై మౌలిక వసతులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కాగా నల్గొండ జిల్లాలో 5 నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనుండగా, ఈ పరీక్ష కేంద్రాలలో నీట్ అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన టేబుల్లు, వెంటిలేషన్, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించగా, పట్టణంలోని ఎస్ పి ఆర్, నారాయణ ,అరబిందో తదితర పాఠశాలలను సైతం పరిశీలించాలని ఆర్ డి ఓ ను ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వై.అశోక్ రెడ్డి పై



మూడు పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు.నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఇఓ బిక్షపతి, నీట్ పరీక్షల లైజనింగ్ ఆఫీసర్ పార్థసారథి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

## జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 (144 సెక్షన్) అమలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 14 ఈ నెల 05 వ తేది నుండి 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.నల్గొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాలలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దుని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యు లేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకు వెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.




## నేడు నల్గొండ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటన

నల్గొండ ప్రభాతవార్త మార్చి 4



ఉదయం 08.00 గంటలకు బంజారాహిల్స్ లోని మంత్రి నివాసం నుంచి బయలుదేరి ఉ. 10.00 గంటలకు కనగల్ మండలం చేరు కుంటారు. కనగల్ పట్టణంలో ..కొత్తగా నిర్మించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ (పీహెచ్.సీ) ని ప్రారంభిస్తారుఅనంతరం అక్కడే ..సెంటర్ ఫర్ లైఫ్ సైన్సెస్ మరియు మహీంద్రా యూని వర్సిటీల సహకారంతో చేస్తున్న గ్లకోమా పైలెట్ ప్రాజెక్ట్ ను ప్రారంభిస్తారు తదుపరి కనగల్ లోని కస్తుర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని సందర్శిస్తారుమధ్యాహ్నం 01.00 గంటకు కనగల్ నుంచి బయలుదేరి 01.15 గంటలకు నల్గొండ పట్టణం చేరుకుంటారు.నల్గొండ పట్టణంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని సాయంత్రం 5 గంటలకు నల్గండ నుంచి బయలుదేరి రా.07.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

## శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

### మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**డిండి, మార్చి 4, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం డిండి మండలం దాసరి నెమిలిపూర్ లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 38వ బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకో వాలన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్య క్రమంలో . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజినేని



వెంకటేశ్వర్ రావు, పిఎసిఎస్ ఛైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, మాజీ కో అప్షన్ సభ్యులు జహంగిర్, మాజీ సర్పంచ్ రామచంద్రం, గంగిడి నరేందర్ రెడ్డి, గంగిడి కొండల్ రెడ్డి, పసునూరి వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, కామోజు నరేష్, గాందూరి లక్ష్మణ్, మసుమ్,తదితరులు పాల్గొన్నారు.

### కన్నుల పండుగగా కళ్యాణోత్స వం...

డిండి మండలంలోని దాసరి నెమిలిపూర్ లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు మంగళవారం శ్రీ పద్మావతి శ్రీనివాసుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంగిడి వెంకట్ రెడ్డి, గంగిడి కొండల్ రెడ్డి,నరేందర్ రెడ్డి, పల్లా ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు లక్పతి నాయక్, నర్సింహా రావు,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ జహంగీర్, బాలయ్య, రాంరెడ్డి, మాధవరెడ్డి, రామచంద్రం పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

కొండమల్లేపల్లి,4మార్చి,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల,కళాశాలను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాస్టల్ వంటగది,స్టోర్ రూం, కూరగాయలు, బియ్యం నిల్వలు,తరగతి గదులను,పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. గతంలో అపరిశుభ్రంగా ఉండి, నేడు పరిశుభ్రంగా ఉంచడంతో సిబ్బందిని అభినందించారు.విద్యార్థినిలతో మాట్లాడారు. అడిగిన ప్రశ్నలకు జవాబు ఇవ్వడంతో అభినందించి చాక్లెట్లు పంపిణి చేశారు. కళాశాల చుట్టూ ముళ్ల పొదలు లేకుండా జాగ్రత్త వహించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు.కలెక్టర్ వెంట ఎంపిడివో బాలరాజురెడ్డి, తదితరులు ఉన్నారు.

## సాధనతోనే జ్ఞాపకశక్తి సాధ్యం

### స్క్వాడ్రన్ లీడర్ రావిరాల జయసింహ

**కట్టంగూర్, మార్చి 4, ప్రభాతవార్త** జ్ఞాపక శక్తి నైపుణ్యాలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థి దశలో విద్యార్థులు జ్ఞాపకశక్తిపై పట్టుసాధిస్తే వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని స్క్వాడ్రన్ లీడర్ రావిరాల జయసింహ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కట్టంగూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విద్యార్థుల దశనిర్దేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సుమారు రెండున్నర గంటల పాటు సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు. ఈసందర్భంగా స్క్వాడ్రన్ లీడర్ రావిరాల జయసింహ మాట్లాడుతూ విద్యార్థులు కంఠస్థం పద్ధతుల నుండి జ్ఞాపకశక్తిని పెంపొందించు కునే విధంగా తయారు కావాలని, జ్ఞాపకశక్తి అనేది సాధన తోటే వస్తుందన్నారు. తాను ఇప్పటి వరకు 10 లక్షల మంది విద్యార్థులకు జ్ఞాపకశక్తిపై శిక్షణ ఇచ్చానని పేర్కొన్నారు. ఎంతటి అధునాతక సాంకేతిక పరిజ్ఞానం వచ్చినప్పటికీ జ్ఞాపకశక్తి కీలకమని, సాధన ద్వారానే మంచి జ్ఞాపకశక్తిని అలవర్చుకోవచ్చని పేర్కొన్నారు. తాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగుర్ లోనే 10వ తరగతి వరకు చదివానని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది నేడు ఉన్నత స్థానంలో ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని కట్టంగూర్ విద్యార్థులు కూడా ఆ స్థాయిలో ఎదగాలని దేశానికి సేవ చేసే విధంగా మానవ వనరులుగా తయారు కావాలని హితవు పలికారు. వ్యక్తిత్వ వికాసము, జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవడం, పరీక్షలలో విజయం సాధించడం, జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎలా ఎదగాలి, విద్యార్థులు చరవాణీ ఎంతవరకు ఉపయోగించాలి, సాంకేతిక పరిజ్ఞానంలో వాడవలసిన, వాడకూడని అంశాలను సవివరంగా విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా






రేపటి తరానికి అవసరమయ్యే యువత అనవసరమైన విషయాలలో తమ సమయాన్ని వృధా చేసుకుంటుందని, అలా కాకుండా ప్రణాళికలతో ముందడుగు వేయాలని, తద్వారా వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలకు ఎదగడమే కాకుండా దేశానికి సేవ చేసే భాగ్యం కలుగుతుందని జయసింహ వివరించారు. దాదాపు రెండున్నర గంటలు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూరు విద్యార్థులతో పాటు అయిటిపాముల,పామనగుండ్ల, కేజీబీవీ కట్టంగూర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి అంబటి అంజయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు మిట్ట శ్రీనివాస్ రెడ్డి, కక్కిరేణి బద్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు. స్కడన్ లీడర్ జయసింహను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఘనంగా సత్కరించారు

# విద్యార్థులు పరీక్షలు మంచిగా రాయాలి

## నాణ్యమైన భోజనం అందించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం ఐలాపురంలోని చివ్వేంల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కళాశాల, పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంట గదిని సందర్శించి స్టాక్ రిజిస్టర్ ని పరిశీలించి మెను ప్రకారం విద్యార్థినిలకు భోజనం వడ్డించాలని సిబ్బంది కి సూచించారు.స్టాఫ్ హాజరు పట్టికని పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచిం చారు.ఇంటర్మిడేయేట్ విద్యార్థినిలతో మాట్లాడుతూ బుధవారం నుండి జరగబోయే వార్షిక పరీక్షలలో భయపడకుండా బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాక్షించారు. మెను ప్రకారం భోజనం వడ్డీస్తున్నారా అని



విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు.పదవతరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అలాగే ఉపాధ్యాయురాలు కూడా విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, అలాగే చదువులో వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని ప్రోత్సహించి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ దుర్గాభవాని, వైస్ ప్రిన్సిపాల్స్ షభానా, కావ్య, వార్డెన్ లలిత, ఉపాధ్యాయురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల ప్లాట్లను అప్పగించాలి

*మోత్కూర్ మార్చి 4 ప్రభాతవార్త*



గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మోత్కూరు మండల జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేసిందని వాటిని వెంటనే జర్నలిస్టులకు అప్పగించాలని బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ 151 సర్వే నెంబర్లు జామ చెట్ల బావి ప్రాంతంలో జర్నలిస్టులకు ఒక ఎకరా 20వైగుంటలు కేటాయించి అందులో 28 మందికి పట్టా సర్టిఫికెట్లు కూడా మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ వాటికి సర్టిఫికెట్ పంపిణీ కూడా చేశారని ఆయన తెలిపారు సర్టిఫికెట్లు ఇచ్చి భూమి కేటాయించి అట్టి ప్లాట్లపై వారికి కేటాయించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారికి నిర్మాణం చేసి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి భూమిని కేటాయించి వారికి నీటికి అందని మామిడిపండు లాగా ఉందని ఆయన అన్నారు వేతనాలు లేకుండా నిస్వార్థంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్నారని ఆయన కొనియాడారు ఇండ్ల స్థల విషయంలో బిజెపి పార్టీ జర్నలిస్టు పూర్తిగా మద్దతిస్తుందని ఆయన తెలిపారు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు అండెం సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు గుంటి సతీష్, రాధారపు మల్లేష్, బత్తిని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక కార్యాచరణతో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, మార్చి 4 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గంలోని మున్సిపాలిటీతో పాటు అన్ని మండలాల్లో ప్రస్తుత వేసవికాలం సీజన్‌లో ఎలాంటిమంచినీటి ఎద్దడి రాకుండా అందరూ సమన్వయం, ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలోతాగునీటి సమస్య పరిష్కారం కొరకు గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం, మిషన్ భగీరథ, విద్యుత్, మున్సిపల్ అధికారులతోనిర్వహించిన సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌తో కలిసి అయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్నివార్డుల్లో గల మిషన్ భగీరథ పైప్‌లైన్ల మరమ్మతులతో పాటు, అన్అఫ్ పద్దతిన ప్రతి ఇంటికి తాగునీరందించేలా అయాశాఖలఅధికారులు సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి స్వీయ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలోనిమండలాల్లోని అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ గ్రిడ్, నీటి సరఫరా, లీకేజిలను నియంత్రించి అందరికి తాగు



నీరందించేలా చర్యలుచేపట్టాలన్నారు. తాగునీటి సరఫరాకు ఎలాంటి విద్యుత్ కోత లేకుండా చూడాలని అయాశాఖల అదికారులను అదేశించారు.అనంతరం దామరచర్ల మండలంలోని ఇండియా సిమెంట్ కంపెనీలతో కలిసి నిర్వహించిన సమావేశంలో అయా కర్మాగారాలపరిసరాల్లో ఉన్న ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చూడాల్సి బాధ్యత అయా యాజమాన్యాలదేన్నారు. అదే విధంగాపరిసర గ్రామాల ప్రజలకు విద్య, వైద్యం తదితర మౌలిక వసతుల కల్పన సిఎస్అర్ నిధులతో చేపట్టాలన్నారు. వాడపల్లి, ఇర్కిగూడెం, గణేష్‌పాడ్, శూన్యంపాడ్‌తండా గ్రామంలో తాగునీటి సమస్య అదికంగా ఉందని సమస్యను అధిగమించేందుకు మన సొంత ఖర్చులతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసి అర్వో వాటిని పంపిణీ చేయాలన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలిసి వాడపల్లిమిషన్ భగీరథ ప్లాంట్‌ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యూసుఫ్,తహశీల్దార్లు హరిబాబు, జవర్‌లాల్, విద్యుత్ ఎడి కోడిరెక్క రవికుమార్, ఎంపిడిఓలు శేషగిరిశర్మ,కృష్ణమూర్తి, ఎంపిఓ మాతంగి రమేష్, ఎఇలు అమర్‌సింగ్‌నాయక్, రవీందర్‌రెడ్డి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాల నిర్వాణ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

*భువనగిరి, మార్చి 4 ప్రభాతవార్త*



:మార్చి నుంచి ఈ నెల 11 వరకు జరిగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.మంగళవారం మినీ మీటింగ్ హాలులో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రుల రాక సందర్భంగా జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, యాదగిరిగుట్ట ఆలయ ఈ. ఓ భాస్కర్ రావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పోలీస్ , రెవెన్యూ శాఖ, దేవాదయ శాఖ, ఆర్టీసీ, మున్సిపల్ కమిషనర్, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్,వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను ,సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, సిపిఆర్ బృందాలను ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను , శానిటేషన్ పనుల కోసం పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి ,యాదగిరిగుట్ట ఏసిపి రమేష్, ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి, ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం పకడ్బందీగా ఏర్పాట్లు

## -పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అనుమతి

*మిర్యాలగూడ, మార్చి 4 ప్రభాతవార్త*



ఈనెల 5 నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలో పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల లోపు పరీక్ష హాల్లోకివిద్యార్థులను అనువ ుతించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు తెలిపారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు.మిర్యాలగూడ పట్టణంలో ఏడు పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష నిర్వహిస్తున్నందునపరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144సెక్షన్ విధించినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు డిపార్ట్‌మెంట్ అధికారి నియమిత ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి చరవాణిలను అనుమతించరని, నిర్ణిత సమయం కంటే అరగంటముందే పరీక్ష హాల్లోకి అనుమతించనున్నట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణ సందర్భంగా పట్టణంలోని అన్ని జీరాక్స్ సెంటర్లు మూసివేయాలని అధికారులు అదేశించారు.

# మూడు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

## -మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ పి.లోకేష్

*మిర్యాలగూడ, మార్చి 4 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం వెంక టాద్రిపాలెం గ్రామప ంచా యతీ పరిధిలోని కేశవ నగర్‌కాలనీలో ధీరావత్ సోనీ అనే మహిళ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన మూడు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మంగళవారం మిర్యాలగూడ గ్రామీణ పోలీసులుస్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గ్రామీణ ఎస్ఐ పి.లోకేష్ సోనిపై కేసు నమోదు చేశారు. బియ్యం రవాణాకు సంబంధించిననిందితులురాలు సోనీపై గతంలో కూడా కేసులు నమోదైనట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

. త్రిపురారం.ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 5 నుండి 24 వరకు నిర్వహిస్తున్నందున అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పరీక్షల చీఫ్ సూపరిండెంట్ , ప్రిన్సిపాల్ మలికంటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన ఈ మేరకు ఇన్విజి లేటర్స్, సిబ్బందితోనిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని, పరీక్షల సమయంలో చరవాణి లకు అనుమతి లేదన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షలకు కంప సాగర్ ఆదర్శ పాఠశాల / కళాశాల, మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాల/ కళాశాల, శాంతినికేతన్ జూనియర్ కళాశాల ల కు చెందినఇంటర్ ప్రథమ(310), ద్వితీయ (293)603 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, 13 మంది ఇన్విజిలేటర్లు తమ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్ లో డ్ చేసుకుని 8:30గంటలకు పరీక్ష హాల్లోకి అనుమతిస్తున్నందున సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో 144వ సెక్షన్ అమలు ఉంటుందని, వైద్య ఆరోగ్య సిబ్బంది తమ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు.

## క్యూరింగ్ లేకుండా నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్

.మాడుగులపల్లి, మార్చి 04 ప్రభాత వార్త



మండలకేంద్రంలో, ప్రతిష్టత్మాకంగా తీసుకొని ప్రభుత్వం చేపడుతున్న కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల నిర్మాణం లో, నాన్యత ప్రమాణాలు పాటించాలని, కనీసం క్యూరింగ్ చేయకుండా నిర్మాణం చేపడుతున్నట్లు, పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలు, చదుకునే పాఠశాల నిర్మాణం అంటే ఇంత నిర్లక్ష్యం మా,, అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు, మరి ముఖ్యంగా ఈ బిల్డింగ్ నిర్మాణం లో, ప్రార్యవేక్షణ కొరవడిందని, ప్రజా ధనం బుగ్గి పాలవుతున్న, అధికారుల పర్యవేక్షణ లేక, భవనానికి, గోడలకు, పిల్లర్లకు, కనీసం క్యూరింగ్ లేక పోవడం తో,అందజా యాభై సంవత్సరాలు చెక్కు చెదరకుండా ఉండాల్సిన భవనం, ఆదిలోనే పెచ్చులూడే పరిణామలున్నందున, ఇకనైనా, కాంట్రాక్టర్ లు, అధికారులు, సంబంధిత ఇంజనీర్లు, భవన నిర్మాణం లో జరుగుతున్న పనులను దగ్గరుండి పర్యవేక్షిచాలని స్థానికులు, గ్రామస్తులు వాపోతున్నారు.

## పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలి

.వేములపల్లి, మార్చ్ 04 ప్రభాత వార్త

రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం ప్రకటించాలని కేంద్రంలో మోడీ ప్రభుత్వం మోసపూరిత ఆలోచనలతో రద్దు చేసిన 3 నల్ల చట్టాలను మరో రూపంలో అమలు చేసేందుకు సిద్ధపడుతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం తెలంగాణ రైతు సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం వేములపల్లి మండల కేంద్రం లో మొదలుపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పోరాటంతో వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోదీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలతో వ్యవసాయరంగం నిర్వీర్యమై రైతులు మరింత నష్టపోతారని తెలిపారు. దీనిపై దేశవ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేయడంతో కేంద్ర ప్రభుత్వం దిగొచ్చిందన్నారు. వీటిని రద్దు చేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించినా ఆచరణలో అమలు కావడంలేదన్నారు. పెట్టుబడిదారి, పారిశ్రామిక, కార్పొరే ట్, భూస్వామివర్గాలకు లబ్ధి చేకూర్చేలా విధానాలను అనుసరిస్తూ, రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని ప్రధాని మోధీ ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శ్రామిక ప్రజలకు, ప్రధానంగా రైతు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రవేటీకరణ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యా ల సమయంలో నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు బడ్జెట్లో



నిధులు, ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో పంట బీమా పథకం అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని, ఏక కాలంలో రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు ఇచ్చేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. దేశ సంపదను సృష్టించే రైతులను, కౌలు రైతులను విస్మరించడం తగదన్నారు. వ్యవసాయంపై అనుబంధ రంగాలు, చిన్న వ్యాపారులు ఆధారపడి ఉన్నారని, కేంద్రం విధానాల కారణంగా ఈ రంగాలు సంక్షోభంలోకి వెళ్లడంతో మెజార్టీ ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేద న వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి వ్య యంపై 50శాతం అదనంగా కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో రైతులు ఏకమైతే మోడీ ప్రభుత్వం పతనం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ది॥గిగీ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్,జిల్లా నాయకులు మల్లు గౌతమ రెడ్డి, రైతు సంఘం నాయకులు రాంరెడ్డి, పాదురి శశిధర్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజాభివృద్ధి కోసం పనిచేసేది కమ్యూనిస్టులే

మిర్యాలగూడ, మార్చి 4 ప్రభాతవార్త

హిందూత్వ శక్తులను ఎదిరించి..ప్రజాభివృద్ధి కోసం పనిచేసేది, ప్రజల సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే అని సిపిఐఎంపార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. మంగళవారం సిపిఎం మిర్యాలగూడ కమిటి సభ్యులసమావేశంలో అయన మాట్లాడుతూ దేశంలో బిజెపి నాయకత్వంలో నడుస్తున్న ఎన్డిఏ కూటమి కులం, మతం పేరుతోప్రజల మధ్య విద్వేషాలను పెంచుతోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ పెట్టుబడిదారులకుకట్టబెట్టి నిరుద ్యోగతనుపెంచి దేశ అర్థిక వ్యవస్థను టాటా, బిర్లా, అదాని, అంబానీల చేతుల్లోఇరికించారనిమండిప ్డ్డారు.రాజ్యాంగ నిర్మా త ్అంబేద్క ం ్పై విద్వేషపూర్తి వ్యా ఖ్యలు చేయడంసామాజికవిద్వేష మేనన్నారు. అర్థిక, సామాజిక, రాకీయ వ్యవస్థలను గాడిలో పెట్టే ందు ్కుకు ా ర్మికులు, కర్షకులు, ప్రజానీకం ఐక్యం కావాలన్నారు. ప్రజా సమస్యలు అధ్యయనం చేసి వాటి



పరిష్కారం కోసం సిపిఎం చేపట్టినప్రజాపోరు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, జిల్లా కమిటి సభ్యులురాగిరెడ్డి మంగారెడ్డి, మండల నాయకులు సైదులు, రమేష్‌బాబు, సైదమ్మ, గోవింద్‌రెడ్డి, పోదిల శ్రీను, రామకృష్ణ, వేణుదర్‌రెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు,కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, మంగ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## నిరుపేద కుటుంబానికి అండగా ఆర్థికసాయం అందచేత

మాడుగులపల్లి, మార్చి 04 ప్రభాత వార్త



మండలంలోని, పాములపాడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి నాగరాజు తండ్రి చంద్రయ్య (32) ఇటీవల ఆర్థిక సమస్యలతో, మరణించగా విషయం తెలిసిన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి కుమారుడు, (బి ఎల్ ఆర్) సేవా ట్రస్ట్ చైర్మన్ బత్తుల ఈశ్వర్ మృతుని కుటంబ సభ్యులకు గ్రామస్తుల సహకారం తో ఇరవై రెండు వేలు, ఎమ్మెల్యే ద్వారా ముప్పై వేల రూపాయలు, మొత్తం యాభై రెండు వేల రూపాయలను అంద చేసినట్లు తెలిపారు. మృతిడి భార్య కుడా కొన్ని సంవత్సరాల క్రితం మరణించినట్లు, మృతునికి, ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లోపాముల పాడు గ్రామ శాఖ అధ్యక్షులు తోట సత్తి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యాతం కళింగా రెడ్డి,, రావు వెంకట్ రెడ్డి, మంద్రా యాదగిరి, తీగల సతీష్, తోట కర్ణాకర్ రెడ్డి, మామిడి సైదులు, తీగల అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు

## విజయోత్సవ సంబురాలు జరుపుకున్న పిఆర్టీయు సభ్యులు

.మాడుగులపల్లి, మార్చి 04 ప్రభాత వార్త

పిఆర్టీయు టీఎస్ మాడ్గులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో (పిఆర్టీయు



)టీ ఎస్ ఎమ్మెల్సీ గా పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా మిఠాయి పంచుకున్న (పిఆర్ టీయు) మాడ్గులపల్లి శాఖ,(జెడ్పిఎచ్ ఎస్) కన్నెకల్, చెరువుపల్లి, ఇందుగుల, (జెడ్పిఎచ్ ఎస్) పాములపహాడ్, (జెడ్పిఎచ్ ఎస్ )అఘా మోత్కూర్ (జెడ్ పి ఎచ్ఎస్ )తోపుచర్ల ఉన్నత పాఠశాలల ప్రధానోధ్యాయులు, ఉపాధ్యాయులు ..పాల్గొన్న మండల అధ్యక్షలు నిరంజన్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ రవూఫ్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షలు నన్నూరు నాగిరెడ్డి . వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## ఆలయ ద్వారానికి ఇత్తడి తొడుగు బహూకరణ

*నేరేడుచర్ల మార్చి 4 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలోని కోదండ రావాలయం గర్భగుడి ప్రధానద్వారానికి సుమారు 80 వేల రూపాయల విలువైన దశావ తారాలు, శంకుచక్రాలతో కూడిన ఇతడి తొడుగును గ్రామానికి చెందిన కర్నాటి కృష్ణవంశీ, హైం దవి దంప తులు చేయించి అమర్చినట్లు ఆలయ పూజారి హరి సురేష్ కుమార్ శర్మ మంగళవారంతెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు

## నిరుద్యోగుల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

*నేరేడుచర్ల మార్చి 4 ప్రభాతవార్త*



రాష్ట్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించాయనిఅఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజుశ్రీను ఆరోపించారువంగళవారం నేరేడుచర్ల ఏఐవైఎఫ్ పట్టణ సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు. ఏడాదిలో 55,143 ఉద్యోగాలను మాత్రమే రేవంత్ ప్రభుత్వం భర్తీ చేసిందని, రాష్ట్రంలో 1,91,126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ 40 వేల ఉద్యోగాల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్లువిడుదలయ్యాయన్నారు. అటు కేంద్రంలో బీజేపీ,రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతకాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులున్నా నియామకాలను మాత్రం చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. ఈ సమావేశం లో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పెరిక భరత్, ధూపాటి అనిల్, వినయ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు

## 20 కిలోమీటర్ల పరిధిలోపు టోల్ వసూలు రద్దు చేయాలి

*నేరేడుచర్ల మార్చి 4 ప్రభాతవార్త*

జడ్చర్ల భద్రాచలం జాతీయ రహదారి లోని చిల్లేపల్లి సమీపంలో టోల్ గేట్ వద్ద 20 కిలోమీటర్ల పరిధిలోపు టోల్ వసూళ్లను రద్దు చేయాలని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు డిమాండ్ చేశారు ఆయన మంగళవారం నేరేడుచర్ల లో మాట్లాడుతూ జడ్చర్లభద్రాచలం నాలుగు వరుసల జాతీయ రహదారి విస్తరణ పేరుతో మిర్యాలగూడ కోదాడ రహదారిలో నాలుగువసర విస్తరణ చేయలేదని, చాలాచోట్ల ఇంకా పనులు పూర్తి కాలేదని, 20 కిలోమీటర్ల పరిధి ఉచితం చేయకుండా టోల్ యాజమాన్యం దోపిడీకి తెగబడ్డారని ఆరోపించారు, రహదారి నిర్మాణం పూర్తి చేసి జాతికి అంకితం చేసి టోలు వసూలు చేయాల్సి ఉండగా పనులు పూర్తికాకుండానే వసూళ్లకు పాల్పడ్డారని, టోల్ వసూళ్లలో ఎలాంటి పారదర్శకత , జవాబుదారితనం లేదన్నారు, పూర్తి కావాల్సిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు, చాలాచోట్ల ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని కోరారు, టోల్ వసూళ్లపై వ్యక్తిగతంగా కాకుండా అఖిలపక్షం తరఫున ఉద్యమించాలని పిలుపునిచ్చారు,హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి విస్తరణ అధ్యాయనానికి 9,86 కోట్లు మంజూరు చేసింది. కేంద్ర ప్ర భుత్వం . అరునెలల్లో నివేదిక వస్తుంది. హైదరాబాద్ నుంచి కోదాడ వరకు అనేక సమస్యలు ఈ రహదారి వెంట వున్నాయి.వీటిని ఉమ్మడి జిల్లా ఇద్దరు మంత్రులు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి,జగదీశ్వర్ రెడ్డి, వీరేశం లు అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి ఒక ప్రణాళిక రూపొందించాలని కోరారు, నార్కెట్ పల్లి తిప్పర్తి మిర్యాలగూడా నేరేడు చర్ల మండలాల నుంచి అమరావతి కి నూతనగా నిర్మించే విస్తరించే గ్రీన్ ఫిల్డ్ జాతీయ రహదారి ని నిర్మాణం గురించి కూడా ఇద్దరు మంత్రులు మిర్యాలగూడ శాస నసభ్యులు అఖిల పక్షం సమావే శం ఏర్పాటు చేసి దానితో ప్రజలకు ఎలాంటి కష్టనష్టాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు ఆయన వెంట చవ్వబుచ్చిరెడ్డి, కొత్తూరు అమృత, లొడంగి లింగయ్య తదితరులు ఉన్నారు

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామి కి పంచామృతాభిషేకాలు

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి04,ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయం క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయస్వామికి మంగళవారం పంచామృతాలతో అభిషేకాలు,ప్రత్యేకపూజలు నిర్వహించారు.ప్రధాన ఆలయంలో నిత్యపూజల అనంతరం హనుమాన్ ఆలయాన్ని ప్రత్యేకంగా ఆలంకరించారు.స్వామివారికి పూలమాలంకరణ,108 నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన,వడమాల,పులిహోర ప్రసాదాలతో నిత్యార్చన,నైవేద్యం,హారతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు.కార్యక్రమంలో చొంటి పద్మశ్రీ, మల్లు శేఖర్‌రెడ్డి,నామిరెడ్డి రమేష్‌రెడ్డి,కంభం నాగిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు.పూజా కార్యక్రమాలల్లో ఆలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్,ధర్మకర్తలు, ఈవోఎంపీ లక్ష్మణరావు, ఆలయఅర్చకుల ముడుంబై హారీష్‌కుమారాచార్యులు,యరగాని గోపాలం, తురక మట్టయ్య, రాంబాబుచారి, ముడుంబైలక్ష్మి, యలమంచమ్మ, అరుణమ్మ ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10 నుండి ఎస్ సెల్ గ్రామ కమిటీల నియామకం చేపట్టాలి

*నేరేడుచర్ల మార్చి 4 ప్రభాతవార్త*

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం నేరేడుచర్లలో ఎస్ సి సెల్ అధ్యక్షుడు ఊటుకూరు సైదులు అధ్యక్షతన నిర్వహించిన ఎస్ సి సెల్ సమావేశంలో మాట్లాడుతూ సమన్వయంగా ఈనెల 10 నుండి ఎస్ సెల్ గ్రామ కమిటీల నియామకం చేపట్టాలని అన్నారుఈ సమావేశంలోమండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు నేరేడుచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ , సోమవరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెదపంగ ప్రవీణ్ , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగ రామకృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్ , ముకుందపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్ , పెంచికల్ దిన్నె యువజన నాయకులు కోడి రెక్క పవన్ , ఫతేపురం మేడారం గ్రామ శాఖ నాయకులు మచ్చ గోపాల్ , ధార వెంకటేష్ , పాతకోటి రత్నం , పల్లె నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల లయన్స్ క్లబ్ కు డయాబెటిస్ సర్వీస్ కిట్టు

*నేరేడుచర్ల మార్చి 4 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లయన్స్ క్లబ్బుకు డిస్ట్రిక్ట్ జి ఎల్ టి కోఆర్డినేటర్ పిఎంజెఎఫ్ లయన్ సతీష్ కుమార్ కోడె డయాబెటిస్ సర్వీస్ కిట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామికీ అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడయాబెటిస్ సర్వీస్ ప్రాజెక్టు కొరకు శాశ్వత పద్ధతిలో డయాబెటిస్ డయాగ్నోసిస్ సర్వీస్ సులభతరంగా చేయుట కొరకు డయాబెటిస్ టెస్టింగ్ సర్వీస్ సెట్లు టెస్టింగ్ మిషన్ ఒకటి పోల్లబుల్ టేబుల్ ఒకటి పోల్లబుల్ చైర్స్ రెండు నీడ కొరకు పెద్ద గొడుగు ఒకటి అందించడం పట్ల డయాబెటిస్ శిబిరాల నిర్వహించి డయాబెటిస్ రోగులను గుర్తించి మున్సిపాలిటీలో సేవలను అందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ బట్టు మధు యడవల్లి సత్యనారాయణ రెడ్డి క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ జిల్లా క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు

## పూర్తిస్థాయిలో రైతు భరోసా రుణమాఫీ అమలు చేయాలి

*నేరేడుచర్ల మార్చ్ 4 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రధాన హామీలయిన రైతు భరోసా , బ్యాంకు ఋణ మాఫీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇంజమూరి వెంకటయ్య కోరారు, కేవలం కొందరికి మాత్రమే మాఫీ చేస్తూ కాలయాపన చేయడం ఎన్నికల కోడ్ సాకు చూపడం సరి కాదని, రాబోయే ఎన్నికల్లో హామీలను అమలు చేస్తేనె ప్రజాభిమానం పొంది ఎన్నికలలో విజయం సాధించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు, 60 శాతం మంది రైతులు మాఫీలు పొందక రైతు భరోసా రాక ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం ఎన్నికలలోరైతులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేసి ప్రజాభిమానం పొందాలని కోరారు




## మేళ్లచెరువు తిరునాళ్ల జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, అభినందనలు

**- కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి**

*మేళ్లచెరువు మార్చి 4 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం జరిగిన ధర్మకర్తల పాలక మండలి సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ సుమారు 6 లక్షల మంది పాల్గొన్న కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతరను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. క్యూలైన్లు, బారికేడ్లు, త్రాగునీరు, పరిశుభ్రత, పారిశుద్ధ్యం ఇంకా అనేక సౌకర్యాలు కల్పించిన అన్ని శాఖల అధికారులకు, ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెములు, కబడ్డీ పోటీలు, లైటింగ్ ప్రభలు, అన్నప్రసాద వితరణ, వివిధ కార్యక్రమాలను గొప్పగా జరిపించినవివిధ కమిటీల సభ్యులకు, వేద పండితులకు, పాలక మండలి ధర్మకర్తలకు, గ్రామపెద్దలకు, కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ము ఖ్య ంగా భారీ స్థాయిలో నిధులు మంజూరు చేసి అన్ని విధాలుగా సహకరించిన మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌కు, భారీస్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేసిన పోలీస్‌శాఖకు మరీ మరీ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. జాతరకు వచ్చిన ఆలయ ఆదాయం గురించి, రాబడి గురించి, ఖర్చుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. రాబడి ఖర్చులను వివరంగా పాలక మండలికి తెలియజేశారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, వేద పండితులు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, ఓరుగంటి నర్సింహారావు, గుగులోతు పద్మ, మామిడి గణేష్, కర్నాటి సత్యనారాయణరెడ్డి, ఉన్నూరు వెంకటేశ్వర్లు, చినపంగు చినబాబు, చాగంరెడ్డి గోవిందరెడ్డి, సుంకరబోయిన చందర్‌రావు, పందిరి నాగిరెడ్డి, పసుపులేటి శంభయ్య, ఉప్పతల శంకర్, భావన వెంకటేశ్వరరావు, కమతం శ్రీనివాసరావుతోపాటు ఎద్దుల పందెముల కమిటి సభ్యులు, కబడ్డీ పోటీల కమిటి సభ్యులు, ప్రభల కమిటిల సభ్యులు, ఇంకా వివిధ జాతర కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు మార్చి 4 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ, భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్,సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక అర్చనలు

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి04, ప్రభాతవార్త:*



మండలంలోని గోపాలపురం లోని శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం భక్తులు విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేకువజామునే మూలవిరాట్‌లకు సుప్రభాతసేవ, ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ చేశారు. స్వామివారికి మాన్యుసూక్తం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన అనంతరం స్వామివారికి ప్రీతి అయిన వడపప్పు. బెల్లం, నారికేళం, పులిహోర,దద్దోజనంలను నైవేద్యంగా సమర్పించారు. అర్చకులు అలహరి నరసింహాచార్యులు భక్తులకు గోత్రనామాలతో విశేషంగా అర్చనలు జరిపించారు.ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఈవో టీ.వి చలపతి, మూడుంబై అన్వేష కుమారాచార్యులు, భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా మలక కొమురయ్య విజయం పట్ల బీసీ నాయకుల హర్షం

మోత్కూర్ మార్చి 4 ప్రభాతవార్త

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల నుంచి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ గా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మల్క కొమురయ్య విజయం సాధించిన పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు కొమురయ్య విజయాన్ని ఆకాంక్షిస్తూ స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సం... దాటినా అగ్రకులాల చెందిన నాయకులు బీసీ లను ఎదగనీవ్వకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.. బీసీలు ఐక్యంగా ఉండి కొమురయ్య ఆదర్శంగా



తీసుకొని ముందుకు వెళ్తే రాబోయే రోజుల్లో బీసీలే రాజ్యాధికారం సాధించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక నాయకులు దామరోజు సత్యనారాయణ, మర్రి ఆనందం, కట్ట రామలింగం, వల్లాల నర్సయ్య, అల్లే యాదయ్య, సజ్జనం పాండు ఇటికాల కుమార్, సజ్జనం నాగభూషణం, బోడరవి తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

వలిగొండ మార్చి 4 ప్రభాతవార్త :



నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం వలిగొండ మండలంలో రెండు సెంటర్లను ఏర్పాటు చేశారు. ఒకటి ప్రభుత్వ వెంకటేశ్వర జూనియర్ కళాశాల, రెండవది లోతుకుంట మోడల్ స్కూల్. సెంటర్లలో పరీక్షల కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. మంగళవారం ఆయా సెంటర్ల ఇన్చార్జీలు ఇన్విజిలేటర్లకు సమావేశాలు నిర్వహించి తగు సూచనలు సలహాలు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 132 మంది, ద్వితీయ సంవత్సరంలో 145 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 175 మంది, ద్వితీయ సంవత్సరంలో 167 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయి. విద్యార్థిని విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగానే ఆయా సెంటర్లకు చేరుకోవాలని ఇన్చార్జిలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

భువనగిరి రూరల్ మార్చి 4 ప్రభాతవార్త



:పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపొందిన సందర్భంగా మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో పాటల కేంద్రంలోని వినాయక చౌరస్తాలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్, నిజాంబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మల్క కొమరయ్య మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుపొందడం పట్ల ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ఈ గెలుపు రాబోయే స్థానిక ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా, పట్నం శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ నరాల శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోళ్ల భిక్షపతి,కాదురి అచ్చయ్య, వైజయంతి,పట్నం కపిల్, జనగాం నరసింహాచారి, ఎండీ మహమూద్, ఎంగిలి లక్ష్మణ్,యటా వెంకట్,ఎదగని సంతోష్ ,ఉడుత భాస్కర్, రత్నపుర శ్రీశైలం, రాళ్లబండి కృష్ణాచారి ,మట్ట వేణుగోపాల్ , నాగెల్లి శ్రీనివాస్, గౌతి రాజేష్, కొల్లోజు సతీష్, తాడూరి బాల శంకర్, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, కొలిచెలిమా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరి రూరల్ మార్చి 4 ప్రభాతవార్త:

మదర్ డైరీ ఆస్తుల వేలం నిలిపివేసి పాడి రైతులను ప్రభుత్వం గ్రాంట్స్ ఇచ్చి ఆదుకోవాలని . తెలంగాణ రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని నందనం , అనాజిపురం గ్రామాలలోని సహకార సంఘాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల ధర్నా నీ జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు. మదర్ డైరీకి చెందిన పాలరైతులకు రావలసిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని,విజయ డైరీ కి చెందిన పాల రైతులకు అక్టోబర్ ,నవంబర్, ఫిబ్రవరికి సంబంధించి మొత్తం 4బిల్లులు పెండింగ్ లో ఉన్న బిల్లులని చెల్లించాలని డిమాండ్ చేశారుమార్చి 11న భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే పాడి రైతుల మహా ధర్నా లో వెలదిగా పాల్గొని



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ నీటి సంఘం చైర్మన్ గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ పాల సంఘం చైర్మన్ ఏదునూరి మల్లేశం , ఏదునురి నరేష్ , పి. అంజయ్య పాల సంఘం కార్యదర్శి ,తోటకురి మల్లేశం , పి వెంకటేష్ , సాంబయ్య , రయపురం రాజు, పి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

రామన్నపేట, మార్చి 4 ప్రభాతవార్త

ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు 40,000 చొప్పున నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ మండల నాయకులు మిర్యాల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేసవికాలం రాకముందే భూగర్భ జలాలు అడుగంటిపోయి చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వ్యవసాయ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందించేలా చర్యలు చేపట్టాలని మల్లేష్ కోరారు

# ఎటువంటి తప్పిదాలకు తావివ్వద్దు

## రెవిన్యూ అదనపు కలెక్టర్ .జి వీరారెడ్డి

భువనగిరి ,మార్చి 4 ప్రభాతవార్త



ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం జిల్లాలోని మీసేవ నిర్వాహకులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వంకు మధ్య వారధి మీసేవ అని అన్నారు. ఇందులో భాగంగా వికలాంగుల కొరకు నూతనంగా వచ్చిన యు డి ఐ డి పోర్టల్ గురించి అదనపు కలెక్టర్ అవగాహన కలిగించారు. మీ సేవలో చేసే దరఖాస్తులు ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని, అదనపు రుసుము వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మీసేవ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయికుమార్, జిల్లాలోని మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మార్చి 9 న పద్మశాలి మహాసభ విజయవంతం చేయండి

రామన్నపేట మార్చి 4 ప్రభాతవార్త



హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈ నెల 9న జరిగే 17వ అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు పద్మశాలి సంఘం సోదరులు అత్యధికంగా హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్థపు మురళి పిలుపునిచ్చారు. మంగళవారం సిరిపురం పద్మశాలి సంఘ భవనంలో రామన్నపేట పద్మశాలి సంఘం మండల ధ్యక్షుడు ఇడెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కమర్థపు మురళి మాట్లాడుతూ అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ఆధ్వర్యంలో హక్కుల సాధనకు పద్మశాలీలు ఏకతాటిపైకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు,యువజన సంఘం ఆలిండియా అధ్యక్షులు అవారు భాస్కర్,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్,రామన్నపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్, మండల నాయకులు గంజి రంగయ్య, పున్న వెంకటేశం, పద్మశాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, పున్న రమేష్, రచ్చ యాదగిరి, సిరిపురం మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, రవ్వ పాండు, కోడి పాండు, పున్న అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నృత్య కలలు నేర్చుకోవడానికి విద్యార్థులు ఆసక్తి చూపుతారు

రామన్నపేట, మార్చి 4 ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థులు నృత్య కలల పట్ల ఆసక్తి కనబరుస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి తెలిపారు మంగళవారం మండలంలోని మునిపంపుల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిపార్ట్మెంట్ ఆఫ్ లాంగ్వేజ్ అండ్ కల్చరల్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ శ్రీ రాజరాజేశ్వరి నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో డాన్స్ అండ్ కొరియోగ్రఫీ వర్క్ షాప్ సీజన్ 4 ను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి కలలు నేర్చుకోవడానికి విద్యార్థులు ఎంతో శ్రద్ధ శక్తులను కనబరుస్తారని వారు తెలిపారు పాఠశాలలో ఏర్పాటు చేయడానికి అనుమతించిన డిపార్ట్మెంట్ ఆఫ్ లాంగ్వేజ్ అండ్ కల్చర్ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు అలాగే కొరియోగ్రాఫర్ రాజనను అభినందించారు ఈనెల ఐదు నుండి 20వ తారీకు వరకు ఈ ప్రదర్శనలు కొనసాగుతాయని డాన్స్ కొరియోగ్రాఫర్ రాజన్న తెలిపినట్లు ప్రధాన ఉపాధ్యాయులు స్వామి తెలిపారు



# ఎస్సారెస్పీ కాలువ నీటి సామర్థ్యాన్ని పెంచి ఎండిపోతున్న పంటలను కాపాడాలి



*తిరుమలగిరి మార్చి 4 ప్రభాతవార్త.*

ఎస్.అర్ ఎస్ పి కాలువ ద్వారా వచ్చే నీటి సామర్థ్యాన్ని పెంచి ఎండిపోతున్న వరి పంట పొలాలను కాపాడాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరుమలగిరి మండల మహాసభ కనుక అశోక్ అధ్యక్షతన మండలంలోని తొండ గ్రామంలో మంగళవారం జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీనివాస్ మాట్లాడుతూ పంటలకు పెట్టుబడి గణనీయంగా పెరిగిందని పంటల్ని కాపాడకపోతే రైతాంగానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లితుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ పంటల ప్రణాళికను అమలు చేయకపోవడం వలన అనేక రకాల ఇబ్బందులు రైతాంగం, ప్రజలు ఎదుర్కొంటున్నారని వ్యవసాయ శాఖ పంటల ప్రణాళికను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పంటల బీమా పథకం ఈ రాష్ట్రంలో అమలు కావటం లేదని, కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన సవరించి, పంటల బీమా బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం వలన రైతులకు న్యాయం జరుగుతుందని, కానీ కార్పొరేట్ బీమా కంపెనీలు కేవలం లాభాపేక్ష తప్ప సేవా దృక్పథం లేదని తెలిపారు.. ఏలాంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీని వెంటనే పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా రైతులు పంటలు వేసే ముందే వారి వారి ఖాతాలో జమ చేయాలని, యాసంగి పంటకు సంబంధించిన రైతు భరోసా నేటికీ రైతుల ఖాతాలో వేయలేదని, తక్షణ రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఐకెపి సెంటర్లో అమ్మకాలు చేసిన రైతాంగానికి నేటికీ జమ కాలేదని వెంటనే జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్లంల యాదగిరి, తీపిరాల శ్రీకాంత్, రైతు సంఘం నాయకులు ఫయాజ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఇక్బాల్, రైతు సంఘం నాయకులు సట్టు నరసయ్య ఎల్లంల కొమరెల్లి, జంపాల మల్లయ్య, నాగులగాని మల్లయ్య, సుంచు సత్తయ్య, జంపాల శ్రీనివాస్, కుదురుపాక ఉప్పలయ్య, ఎల్లంల కొమరయ్య, పోరెల్ల వెంకన్న, ముత్యాల యాకన్న తదితరులు పాల్గొన్నారు.




# హెచ్‌ఎంని సస్పెండ్ చేయాలి

## ఎస్ఎఫ్ఐ

*మిర్యాలగూడ, మార్చి 4 ప్రభాతవార్త*



పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన షూలకు డబ్బులు వసూలు చేసిన బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలినివెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్‌నాయక్ అన్నారు. ఈ మేరకు మంగళవారంమిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. కలెక్టర్ నిధులతో పంపిన యూనిఫాం, బెల్ట్, షూలకుట్రాన్స్‌పోర్ట్ చార్జీల పేరుతో పైసలు వసూలు చేసినట్లు అరోపించారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, మౌనిక, రాధిక, వరలక్ష్మి, భూలక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ బకాయిలు పూర్తి చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



సి యమ్ ఆర్ బకాయి గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ పి రాంబాబు మిల్లర్లతో, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 17 లోపు రబీ 202223 కి సంబంధించి సి యమ్ ఆర్ బకాయి పడిన మిల్లర్లు ఇచ్చిన గడువు లోపు ఎఫ్ సి ఐ /పౌర సరఫరాల శాఖ కి పంపించాలని మిల్లర్లను ఆదేశించారు.ఎట్టి పరిస్థితిలో గడువు పెంచే అవకాశం లేదని ఎ ఒక్కరికి మినహాయింపు లేదని మార్చి 17 లోపు మిల్లర్లు సి యమ్ ఆర్ బకాయి పంపించెందుకు సహకరించాలని తెలిపారు.అధికారులు రోజు క్షేత్ర స్థాయి లో పరిశీలిస్తూ మిల్లు వారీగా ఎంత బకాయి పంపిస్తున్నారో ప్రతి రోజు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, డి యం ప్రసాద్, ఎసియస్ ఓ శ్రీనివాసరెడ్డి,సివిల్ సప్లైడి టి లుఆర్ ఐ లు,మిల్లర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లైన్ మైన్ సస్పెండ్

*మోతె.. మార్చి 4 ప్రభాతవార్త*

.వినియోగదారుల నుండి కరెంట్ బిల్లులు వసూలు చేసి విద్యుత్ సంస్థకు జమ చేయకుండా వ్యక్తిగతంగా వాడు కోవడంతో మండలంలోని సర్వారం జూనియర్ లైన్మెన్ గోపాల్ రెడ్డి ని సస్పెండ్ చేస్తున్నట్లు టీజీ ఎస్పీడీసీఎల్ హుజూర్నగర్ డివిజనల్ ఇంజనీర్ వెంకట కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల నుండి కరెంట్ బిల్లులు వసూలు చేసి వ్యక్తిగతంగా వాడుకోవడంతో వినియోగదారుల ఫిర్యాదు మేరకు విచారించి సస్పెండ్ చేశామని, ఇక నుంచి అతనికి కరెంట్ బిల్లులు చెల్లించరాదని ప్రజలకు తెలియజేశారు

# ఘనంగా వీడ్కోలు సమావేశం

*తుంగతుర్తి మార్చి 4 ప్రభాతవార్త*



జీవితంలో పాఠశాల విద్య మధురానుభూతులను మిగిలిస్తుందని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని అందుకోసం లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని అన్నారు. తరగతి గదిలో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో తొలిమెట్టు పాఠశాల అని క్రమశిక్షణతో విద్యా విలువలను మెలకువలను ఉపాధ్యాయుల నుండి నేర్చుకొని ప్రతి ఒక్కరూ 10 జిపిఏ తో పాటు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పాఠశాల విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరిలో నీతి నిజాయితీ క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిర్దేశించి నటువంటి ఆశయాలను సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎండి నజీర్. కె వెంకట గోపాల్. ఉపాధ్యాయులు జి లింగమూర్తి .సురేష్ .అనిత. రాధా .స్వప్న ఉమా. మున్ని తదితరులు పాల్గొన్నారు

# పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో,పశువైద్య శిబిరము

*.మాడుగులపల్లి, మార్చి 04 ప్రభాత వార్త*



తెలంగాణ ప్రభుత్వము పశుగణాభివృద్ధి సంస్థ, పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలోమార్చి 06 తారీకు న, ఉదయం నుంచి చెరువుపల్లి గ్రామంలో ప్రత్యేక పశువైద్య శిబిరంనిర్వహిం చబడును.ప్రతి పశువును పరిశీలించి ఆరోగ్య సమస్య ఉన్నచో చికిత్స చేయబడును. దూడలకు, పశువులకు (ఆవులు, గేదెలు) నట్టల నివారణ మందులు ఇవ్వబడును ముక్యంగా, దీర్ఘకాలికంగా ఎదకురాని పశువులను ప్రత్యేకంగా గర్భాన్ని పరిశీలించి గర్భకోశ చికిత్స చేయబడును. చూడు నిలవని పశువులను ప్రత్యేకంగా గర్భాన్ని పరిశీలించి చికిత్స అందించబడును. ఇంకా ఏ విధమైన ఆరోగ్య సమస్యలు ఆవులలో, గేదెలలో ఉన్నచో పరీక్ష చేసి చికిత్స చేయటం జరుగుతుందని,గ్రామ పంచాయతీ దగ్గర ఉన్న ట్రేవిస్( పశువుల బోను)దగ్గరికి పశువులను తీసుకొని రాగలరు.ఈ యొక్క కార్యక్రమమును పశుపోషకులు, రైతులు సద్వినియోగం చేసుకోగలరు.

# నూతన అధ్యక్షునిగా పోత్తగళ్ళ సతీష్

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మున్సిపల్ కేంద్రంలోని బాబు జగ్జీవన్ యువజన సంఘం ఎన్నిక వ్యవస్థాపక అధ్యక్షుడు పోతగల దానయ్య, గౌరవ అధ్యక్షులు పెద్దల యాదయ్య సమక్షంలో నూతన అధ్యక్షునిగా పోత్తగళ్ళ సతీష్ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది, ఉపాధ్యక్షులుగా కొమ్ము సందీప్, చెరుకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి గ్యార సందీప్, కోశాధికారి పోతగల నరేందర్, కొమ్ము గణేష్, పెద్దల భాను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు చెరుకు నరేష్, మూటపురం నవీన్, శ్యామ్, సంతోష్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమే పి ఆర్ టి యు లక్ష్యం

*మిర్యాలగూడ. మార్చి 4 ప్రభాతవార్త:*

నిరంతరం అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు అవిశ్రాంత పోరాటం చేయడమే పి ఆర్ టి యు లక్ష్యంమని సంఘం రాష్ట్ర బాధ్యులు, మండల విద్యాధికారి భూక్య నాయక్ అన్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి ఆర్ టి యు అధికారికి అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక గ్రంథాలయం నుండి బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఉపాధ్యాయులు అధ్యాపకులు తమ సంఘం బలపరిచిన అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన శ్రీపాల్ రెడ్డి అందరి సహకారంతో ఉపాధ్యాయుల సవ ుస్యల పరిష్కారానికి కృషిచేస్తారన్నారు.కాంప్లెక్స్ ప్రధ ానో పాధ్యాయులు ధరా ్మనాయక్,రాష్ట్ర బాధ్యులు దస్తగిరి, దామోదర్ రెడ్డి, శ్రీని వాస రెడ్డి ,తి ర్పపతి నాయక్,కోటయ్య యాదవ్. కృష్ణయ్య, మల్లారెడ్డి,రాజు, కృష్ణయ ్య ,వివిధ మండల ాలఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మునగాల రాంరెడ్డి, కిషోర్ నాయక్, అశోక్ కుమార్ వెంకటరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులున్నారు.



# అంజలీ లో దేశ సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించిన వేషధారణలు

**అలరించిన సంస్కృతి సాంప్రదాయ దినోత్సవం**

**ఆకట్టుకున్న స్వతంత్ర సమరయోధుల**

**కులవృత్తుల వేషధారణలు**

*నేరేడుచర్ల,మార్చి 4,ప్రభాతవార్త:*





నేరేడుచర్ల లోని అంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సంస్క ృతి సంప్రదాయ దినోత్స వంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వేషధారణలు సాంస్క ృతిక ప్రదర్శనలు దేశ సంస్క ృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించాయి, దేశంలోని 29 రాష్ట్రాల ప్రజల సాంప్రదాయ కట్టు బొట్టు బాషా, స్వాతంత్ర సమరయోధులు, దైవత్వ, కులవృత్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి, స్వాతంత్ర సమరయోధులైన అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, కట్టబ్రహ్మన్న, సుభాష్‌చంద్రబోస్, శివాజీ, పురాణాలలోని రామాయణము, శ్రీకృష్ణుడు, గణపతి, కులవృత్తులకు చెందిన చాకలి, గౌడ,మంగలి, మేదర, కంసాలి, కుమ్మరి కమ్మరి, ఎరుకల, ముదిరాజ్, బ్రాహ్మణ, ముస్లిం లతోపాటు భారతమాత, తెలంగాణ తల్లి తదితరాలు కులమత బేధం లేకుండా భారతీయులంతా ఒకటేనని భిన్నత్వంలో ఏకత్వం అనే నానుడికి అనుగుణంగా ప్రదర్శించిన వేషధారణలు ఆకట్టుకున్నాయి, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తహసిల్దార్ సురగి సైదులు, మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ మరిచిపోయిన సంస్క ృతి సాంప్రదాయాన్ని కులవృత్తులను గుర్తు చేసే విధం గా విద్యార్థుల వేషధారణలు ఉన్నాయని, విద్యతో పాటు దేశ సంస్క ృతిని సాంప్రదాయాన్ని పరిరక్షిస్తూ పాఠశాలలో బోధించడం అభినందనీయమన్నారు, జ్ఞానాన్ని పెంపొందించడం కోసం తల్లిదండ్రులు పిల్లలకు విద్య నేర్పించాలని కానీ ఒత్తిడితో విద్యనభ్యసించి మానసిక వేదనకు గురి చేయవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ అలక సరిత, పాఠశాల సిబ్బంది నాగప్రసాద్, యాకూబ్, వీరాంజనేయులు, సతీష్, జానకి రాములు, జనార్ధన్, రవీందర్, ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**-వటపత్రశాయి అలంకారంలో కనుల విందుగా స్వామి వారి సేవ**

**-ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు**

*యాదగిరిగుట్ట మార్చి 4 ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల తేది.01.03 .2025 శనివారము నుండి తేది.11.03.2025 మంగళవారము వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుతున్నాయి ఈ బ్రహ్మోత్స వములలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము ఉదయం గం.900లకు స్వామి వారు వటపత్రశాయి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు స్వామివారి ని వటపత్రశాయి అలంకారంలో అత్యంత సుందరంగా కనుల విందుగా అలంకరించి ఆలయ ప్రధానార్చకులు ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద పారాయణ నడుమ వేద పారాయణికులు స్వామి వారి పారాయణాల పటిస్తుండగా స్వామివారి సేవను ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించి ఆలయ తూర్పు రాజగోపురం ముందు స్వామి వారిని వేంచేపు చేసి ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీనరసింహ ఆచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చకులు స్వామివారి వైభవాన్ని వటపత్రశాయి అలంకార విశేషాలు భక్తులకు వివరించారు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని సేవిస్తూ తరించారు. హంస వాహన శేవ లో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారుసాయంకాలము 700 గంటలకు స్వామి వారిని హంస వాహన శేవ లో అలంకరించి తిరుమాడ వీధులలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవముగా ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**-హంసవాహన సేవ ప్రత్యేకత**

అజ్ఞాన అంధకారములో ఉన్న లోకములకు జ్ఞాన ప్రకాశమును అందించుటకై పరమహంస అయిన స్వామి వారు హంసవాహనారూపుడై తిరు వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. హంస జ్ఞానానికి సంకేతము, ఆత్మ, అనాత్మ వివేక సూచకమైనది హంస. హంసస్తు భగవాన్ స్వయం అని ఉపనిషత్తులు సూచించుచున్నవి. హంస పరబ్రహ్మ స్వరూపమని, ప్రణవ స్వరూపమని, ఆచార్య స్వరూపమని అనేక రీతులలో



మనకు ఈ హంస వాహనశేవ వివరించుచున్నది. హంస వాహనారూపుడైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని భక్తులు దర్శించిన అహంకారము తొలగి దాసోహం అను భావం కలుగుతుందని సేవ విశేషం.

**-ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు**

స్వామి వారి బ్రహ్మోత్స వములలో నిర్వహించు సాంస్క ృతి కార్యక్రమములలో భాగంగా మంగళవారం శ్రీరామభక్త భజన మండలి, రాయగిరి వారిచే భజన నిర్వహించారు సాయిబాబా సేవా సమితి, రామంతాపూర్ వారిచే భజన నిర్వహించారు ఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళవాద్యం నిర్వహించారు ఆలయ ఆస్థానం విద్వాంసులు చే వైదిక ప్రార్థన నిర్వహించారు విజయకుమారాచార్య స్వామి , హైద్రాబాద్ వారిచే నృసింహ అవతార వైభవము వాహన సేవల గూర్చి ప్రవచనము ఉపన్యాసం నిర్వహించారు శ్రీమతి వేదవతి భాగవతారిణి , ఒంగోలు వారిచే సితారామ కళ్యాణము హరికథా గానము నిర్వహించారు. భువనగిరి నుండి సిరి కూచిపూడి నృత్యాలయం నిర్వహించారు, సి. హెచ్. రఘునందన్ , వేములవాడ వారిచే భక్తి సంగీతం నిర్వహించారు సాయంకాలము గం.600ల నుండి రాత్రి గం.900ల వరకు ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవ పెద్ది సురేష్ మరియు వారి బృందం ప్రముఖ సినీ నేపథ్య గాయకులచే భక్తి సంగీత విభావరి నిర్వహించారు.

ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.




# నర్సరీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**- ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ**

*మేళ్లచెరువు మార్చి 4 ప్రభాతవార్త*

మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో మంగళవారం నర్సరీ పెంపకమును, ఉపాధి హామీ పనులను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున నర్స రీల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నీడ కోసం షెడ్ నెట్‌లు ఏర్పాటు చేయాలని, నూటికి నూరు శాతం మొలక ఎత్తే విధంగా చూడాలని, మొలకలు రాని బా ్యగుల వద్ద మరల విత్తనములు వేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బండి రామకృష్ణతోపాటు స్థానిక గ్రామపంచాయితీ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన సుదర్శన హోమం



*మేళ్లచెరువు మార్చి 4 ప్రభాతవార్త*

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హోమములు, అభిషేకములు, మంగళ హారతులు, పూర్ణాహుతి, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈకార్య క్రమాల్లో నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ, కార్మికుల భద్రతకు, ఆరోగ్యమునకు అధిక ప్రాధాన్యత

**- మై హోం హెడ్ శ్రీనివాసరావు**

*మేళ్లచెరువు మార్చి 4 ప్రభాతవార్త*




స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన 54వ జాతీయ భద్రతా వారోత్స వాల ప్రారంభ సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల, కార్మికుల కుటుంబాల సభ్యుల భద్రతకు, ఆరోగ్యమునకు ఎల్లప్పుడుఅధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ వారు ఇచ్చిన స్లోగన్ వికసిత భారత్ దేశ అభివృద్ధి, భద్రత, మరియు శ్రేయస్సు అనే అంశంపై సుదీర్ఘంగా వివరించారు. తొలుత భద్రతా వారోత్స వాల పతాకావి ష్కరణ, జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు,డిజిఎం సూర ్యనారా యణ,వేణ ు నాయుడు,కిషన్,నవీన్ తోపాటు ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గిరిజన నాయకుల పై కాంగ్రెస్ నాయకుల దాడి అమానుషం

నేరేడుచెర్ల మార్చి 4 ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకుల పై కాంగ్రెస్ నాయకుల దాడి అమానుషమని బి ఆర్ఎస్ ఎస్ టి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు లావుడ్య శీను నాయక్ అన్నారు, ఆయన మంగళవారం నేరేడుచర్ల లోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బానోత్ వెంకటేశ్వర్లు నాయక్ పై హుజూర్ నగర్ లో జరిగిన దాడిని ఖండిస్తూ ,కాంగ్రెస్ పార్టీ నాయకుడి పై కేసు నమోదు చేసి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, భవిష్యత్తులో అధికారంలోకి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ఎల్లప్పుడు బీఆర్ఎస్ పార్టీ తరపున వారికిఅండ గానిలబడతామనిఅన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి దాడులు జరిగితే ధర్నా చేపట్టి, నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్ టి హక్కుల కోసం, పార్టీ తరపున పోరాడటానికి సిద్ధమన్నారు, ఈ కార్యక్రమంలో.బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్ చార్జి లంకెపల్లి నాగార్జున, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మాలోత్ శంకర్ నాయక్, పాలకీడు బీఆర్ఎస్ నాయకులు అశోక్ నాయక్, మాజీ డైరెక్టర్ హెమ్లా నాయక్, గరిడేపల్లి మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, నేరేడుచర్ల పట్టణ సోషల్ మీడియా అధ్యక్షుడు ఇంజమూరి రాజేష్, బానోత్ బాలకృష్ణ నాయక్, బానోత్ అభి నాయక్, అజ్మీరా శ్రీరామ్ నాయక్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## అంగన్వాడీ కార్యకర్తల ముందస్తు అరెస్టు

గరిడేపల్లి మార్చి 4 ప్రభాతవార్త



ప్రజా భవన్ ముట్టడికి హైదరాబాద్ కి తరలి వెళ్లేందుకు సిద్ధమైన అంగన్వాడీ కార్యకర్తలను మంగళవారం గరిడేపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలను అరెస్టు చేయడం సరైనది కాదని ఆయన తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడి టీచర్లు ప్రగతి భవనకు వెళ్తుండగా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. పోలీస్ స్టేషన్కు తరలించిన అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన సంఘీభావం తెలిపారు. అంగన్వాడి టీచర్ల అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆగవని అంగన్వాడీ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు త్రిపురం సరిత, పెండెం లక్ష్మి, మాతంగి వీరమ్మ, ధనలక్ష్మిం, మంగమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

హుజూర్ నగర్ టౌన్, మార్చి 4, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీలో మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని టీచర్స్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కార్యదర్శి తాటి ప్రభాకర్ రెడ్డి, ఏం ఎస్ ఎన్ రాజు లు కోరారు. మంగళవారం ఈ విషయమై వారు మున్సిపల్ కమిషనర్ కే.శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం ఇచ్చి మాట్లాడుతూ హుజూర్ నగర్ లో ఏర్పడిన మొట్టమొదటి కాలనీ టీచర్స్ కాలనీ అన్నారు.కాలనీలో నాలు గు దశాబ్దాల తర్వాత ఒక అభి వృద్ది కమిటీ ఏర్పడి కాలనీ మౌలిక అవసరాల ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు ఇటీవల కాలనీ ముందు భాగం లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో ఒక ఆర్చ్ నిర్మాణం పూర్తి పూర్తి చేసి ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. కాలనీ ప్రధాన వీధి అభివృద్ధి కోసం ప్రభుత్వం 40 లక్షల రూపా యలతో సీసీ రోడ్డు నిర్మాణం కూడా జరిగిందన్నారు. అంతేకా కుండా అభివృద్ధి కమిటీ వీధి ప్రజల భాగస్వామ్యంతో కాల నీలో వీధులకు రోడ్డు నెంబర్లు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. కాలనీ ని మరింత అభివృద్దిలో భాగంగా కాలనీలో అన్ని సామాజిక వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజల భాగస్వామ్యంతో ఒక మినీ కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాలనే లక్ష్యంతో ఉన్నామని మునిసిపల్ లేఔట్ స్థలం ఒకటి కేటాయిస్తే మినీ కమ్యూనిటీ హాల్ నిర్మించుకుం టామని తెలిపారు. స్థలం విషయంపై స్థానిక ఆర్డిఓ వి శ్రీనివాసులు ల కు కూడా వినతి పత్రం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు



## వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

వలిగొండ మార్చి 4 ప్రభాతవార్త:

వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి శోభారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాధారణ తనిఖీలో భాగంగా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ 2025 26 సంవత్సరంలో చేపట్టబడు జి పి డి పి గ్రామపంచాయతీ, బీపీడీపీ మండల యాక్షన్ ప్లాన్ తయారీ గురించి వివరించారు. అనంతరం మండలంలోని నాగారం గ్రామపంచాయతీలో గల నర్సరీ సందర్శించారు. వేసవికాలంలో మొక్కలకు కావలసిన నీటిని అందుబాటులో ఉంచి ప్రతిరోజు మొక్కలకు నీరు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎంపీ ఓ కేదారేశ్వర్, ఏపీఎం పరశురాం, కార్యాలయ పర్యవేక్షకులు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం ఎన్నిక

భువనగిరి రూరల్ మార్చి 4 ప్రభాతవార్త:

జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ అధ్యక్షుడు గాయపాక పరమేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో గతంలో ఉన్న పాలకవర్గంను పూర్తిగా రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం గౌరవ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి సీనియర్ న్యాయవాది నాగారం అంజయ్యను లీగల్ అడ్వైజర్ గా, నూతన కమిటీ అధ్యక్షులుగా గాయపాక పరమేశ్వర్, ఉపాధ్యక్షులుగా తూముకుంట వెంకటేశం, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి సంతోష్ కుమార్, కోశాధికారి పాదం రమేష్, సహాయ కార్యదర్శి కట్ల కిషన్, కరకాల నరేష్, మంద వెంకటేశం, సంఘ సభ్యులు ఎండి చాంద్, ఎండి ఉస్మాన్, గుగ్గిళ్ళ వెంకటేశం, మంద గోవిందరాజులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్స్ కు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశానికి బర్రె జహంగీర్, రిటైర్డ్ ఎంఈఓ బందారు రవి వర్ధన్, పడిగల ప్రదీప్ హాజరయ్యారు.



## పారుపల్లిలో స్వపరిపాలన దినోత్సవం

రాజాపేట, మార్చి 4

పారుపల్లి పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా జూకాంటి శశాంక్, ఎమ్మెల్యేగా సాయి ప్రీతం, జడ్పీ చైర్మన్గా సోనీ, జిల్లా కలెక్టర్గా చాడ హరి కృప, డీఈవోగా శ్రావిక, ఎమ్మార్వోగా భూపతి బాలు, ఎండీఓగా శ్రీవిద్య, ఎంఈఓ గా జస్వంతి వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏం శశికుమార్ , ఉపాధ్యాయులు రమేష్, రాంప్రసాద్, నర్మదా, రవళి, కృపా, రజిని,పారిజాత , గోపాల కిషన్ పాల్గొన్నారు

## తాగునీటి సమస్య పరిష్కరించాలని ధర్నా

భువనగిరి రూరల్ మార్చి 4 ప్రభాతవార్త

:భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మహిళలు ఖాళీ బిందెలతో భువనగిరి జగదేవపూర్ జాతీయ రహదారి పై, మల్లన్న గుడి చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తాగడానికి నీళ్ల రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సుమారు అరగంటకు పైగా ధర్నా చేయడంతో భువనగిరి నుంచి జగదేవపూర్ వెళ్లే మార్గంలో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయింది. అధికారులు చొరవ తీసుకొని ధర్నా విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

భువనగిరి ఎమ్మెల్యే కుంభం.



భువనగిరి రూరల్ మార్చి4 ప్రభాతవార్త మండల పరిధిల ోని గ్రామాల లో ఎండు తున్న వరి పొలాలకు సాగునీరు విడుదల చేయాలని రైతులు కోరిన వెంటనే రెండు రోజుల క్రితం కాల్వను పరిశీలించి రైతులను ఆదుకుంటామని ప్రకటించిన విధంగా మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముత్తిరెడ్డిగూడెం వద్ద రైతులను ఒప్పించి, దీప్తి హోటల్ పక్కన ఆగి ఉన్న కాల్వ పనులను తాత్కాలికంగా పూర్తి చేసి బస్వపురం ప్రాజెక్ట్ నుండి గచ్చు బాయి చెరువుకు నీటిని విడుదల చేసారు. ఈ కాల్వ ద్వారా పెంచికల్ పహాడ్, రామచంద్రాపురం, కేసారం, బాలంపల్లి, చందుపట్ల, కుమ్మరిగూడెం, వీరవెల్లి చెరువులు నింపనున్నట్లు తెలిపారు. నీటి విడుదలపై రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసారు. రైతులతో కలిసి నీటి ప్రవాహాన్ని పరిశీలించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

రాజాపేట, మార్చి 4 ప్రభాతవార్త

రాజాపేట గ్రామం లో దాడి సాయిలు (అంబేద్కర్ నగర్)లో మృతి చెందగా మంగళవారం కుటుంబానికి జై శ్రీరాం ఫౌండేషన్ 5000 ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమం లో ఊట్కూరి అశోక్, చెలమపల్లి లక్ష్మన్,సంగం మధు,చింతల కృష్ణ, కోయ ఉపేందర్, సళీణాల చిరంజీవి,కోయ మధు,ఎర్రగోకుల కృష్ణ,కూతురి లింగం,చింతల దాసు కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం

రాజాపేట, మార్చి 4 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 5 వ తేది నుండి 25 వ తేదీ వరకు జరగనుండగా స్థానిక రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల కేంద్రానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెంట్ వేణు ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 86 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరం 126 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. విద్యార్థులందరు కూడా పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని చీఫ్ సూపరింటెంట్ వేణు ప్రసాద్ కోరారు.

## కాటపల్లి ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ పరిధిలో అగ్ని ప్రమాదం

మోటకొండూర్ మార్చి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని కాటేపల్లి శివారులో గల ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ పరిధిలో బయట గడ్డి తగలబెట్టడంతో ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ లోకి మంటలు చెల్లరేగాయి వెంటనే ఫైర్ ఇంజన్ సాయంతో మంటలు ఆర్పినట్లు స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు లో ఏలాంటి నష్టం వాటిల్ల లేదని తెలిపారు.



# ఉపాధి హామీ పనులు వద్ద త్రాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలి

## .ఇందిరమ్మ నమూనా ఇంటిని పరిశీలన....ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించిన

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

మోతె... మార్చి4 ప్రభాతవార్త..

.ఉపాధి హామీ పనుల వద్ద త్రాగు నీరు, టెంట్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం మండలం లోని మామిళ్ళగూడెం గ్రామం లోని ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీలతో మాట్లాడుతూ మీకు ఎన్ని రోజులు పని కల్పిస్తున్నారు,ఎన్ని డబ్బులు ఇస్తున్నారు,పని ఎంత సేపు, ఎంత దూరం చేస్తూన్నారని అడిగి తెలుసుకున్నారు.ఎండ ఎక్కువ ఉంటుంది కాబట్టి ఉదయం త్వరగా వచ్చి పనులు ఎండ రాకముందే ముగించుకునేలా చూసుకోవాలని తెలిపారు. గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం , పాఠశాల ను సందర్శించారు . పాఠశాలలో విద్యార్థులను సరైన భోజనం అందిస్తున్నారా, చదువు చెప్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించే ఇందిరమ్మ నమూనా ఇంటిని



పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 లక్షల వ్యయం తో ఇందిరమ్మ ఇండ్లను ఎలా నిర్మించాలో, ఇంటికి ఉపయోగించిన సామాగ్రి, చేసిన ఖర్చుల వివరాలతో కూడిన పట్టికను ఇంటి ముందు ప్రదర్శించి లబ్ధిదారులకి అవగాహనా కల్పించాలని, నమూనా ఇంటి నిర్మాణాని త్వరగా పూర్తి చేయాలని,ఇల్లు నిర్మాణంలో గోడలకి, స్లాబ్ కి ఎక్కువ నీరు కొట్టి ఎక్కువ క్యూరింగ్ చేయాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ వివి అప్పారావు,ఆర్ డి ఓ వేణుమాధవరావు, మండల ప్రత్యేక అధికారి సీతారాంనాయక్ , ఎంపిడిఓ ఆంజనేయులు,హౌజింగ్ ఎఈ మూర్తి,టి ఎ సురేష్, ఈ సి శ్రీహరి ,పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, బక్కయ్య, అధికారులు, సిబ్బంది ,తదితరులు, పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం కలెక్టరేట్లోనే కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి వేబిక్స్ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్షలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు, పరీక్షా హాళ్ల పరిస్థితులు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరా పర్యవేక్షణ ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లాలో 16948 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయుటకు 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమై మార్చి 25వ తేదీ వరకు జరుగుతాయన్నారు.





విద్యార్థులు ఉదయం 7:30 కల్లా పరీక్షా కేంద్రాలకు రావాలని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, విద్యార్థులు సమయపాలన పాటించాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించకూడదని తెలిపారు. పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశామన్నారు. జిల్లాలో 32 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు ఉండగా ప్రథమ సంవత్సరంలో 8,640 ద్వితీయ సంవత్సరంలో 8,308 మంది మొత్తం 16,948 మంది హాజరవుతున్నారని తెలిపారు. 850మంది ఇన్విజిలేటర్లు, 32 మంది సీఎస్, డీఓలు, మాస్ కాపియింగ్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ 02, సిట్టింగ్ స్క్వాడ్లను 02, నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 భారతీయ నాగరిక్ సురక్షా న్యాయసేవ సెక్షన్ విధించామని పేర్కొన్నారు. ప్రత్యేక బస్సులు ఏర్పాటు ద్వారా విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఉదయం, మధ్యాహ్న సమయాలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. . పరీక్షల నిర్వహణలో ఏలాంటి సమస్యలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఆలోచిస్తే సత్ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను నిశిత తనిఖీ తదుపరి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, సెల్ ఫోన్స్, వాచీలు, కాలిక్యూ లేటర్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని ఆయన తెలిపారు. విద్యార్థులు మంచిగా పరీక్షలు వ్రాయాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షిస్తూ విద్యార్థులు వత్తిడికి గురికాకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని అందరికి బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఇంటర్మీడియట్ అధికారి బాలునాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి

భువనగిరి, మార్చి 4 ప్రభాతవార్త

నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.మంగళవారం రోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా మార్చి5 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ప్రతీ పరీక్ష కేంద్రం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాల కు చేరుకోవాలన్నా రు.పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఎలాంటి పరికరాలు అనుమతి లేదనన్నా రు.ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని,యాదాద్రి భువనగిరి జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం



జరిగిందని ,ఇందులో12,558 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారన్నా రు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని , ఇంటర్ పరీక్షలకు మొత్తం 12,558 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 29 పరీక్షా కేంద్రాలలో, ప్రథమ సంవత్సరం 6208,ద్వితీయ సంవత్సరం 6350 మొత్తం 12,558 విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకు 29 చీఫ్ సూపరెండెంట్లు,29 శాఖల అధికారులు, ఫ్లయింగ్ , సిట్టింగ్ స్క్వాడ్స్ లను నియమించడం జరిగిందన్నారు.పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని , గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానుకూలంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని, నిరంతర విద్యుత్ సరఫరా కు అంతరాయం కలగకుండా చూడాలని నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరేలా చర్యలు చేపట్టాలని, పోస్టల్ అధికారులు ప్రశ్నా పత్రాలను జాగ్రత్తగా తరలించాలని, పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, సెల్ ఫోన్లు , ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల లో అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్ష వ్రాసే సమయం లో అరగంట కొకసారి బెల్ మోగుతుందని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు, పోలీస్ బందోబస్తు, తదితర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడం , ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి , ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను నియమిస్తూ ఫస్ట్ ఎయిడ్ కిట్ తో అందుబాటులో ఉండాలని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒత్తిడి కి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, అల్ ది బెస్ట్ తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఇంటర్మీడియట్ విద్యాధికారి, రమణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. మార్చి 04 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత పొదుపు పథకాన్ని ప్రారంభించాలి

మోత్కూర్ మార్చి 4 ప్రభాతవార్త

క్షేత్ర స్థాయి పరిశీలన పేరుతో అర్హులైన చేనేత కార్మికులకు అన్యాయం చెయ్యొద్దని, అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధు లతో మాట్లా డు తూ..... గత ప్రభు త్వం చేనేత కార్మి కుల సంక్షేమానికి, చేనేతకు చేయ ుత, చేనేత



భరోసా, చేనేత బీమా, పథకాలను ప్రవేశపెట్టిందని, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి మొగ్గం కలిగిన ప్రతి చేనేత కార్మికునికి జియోట్యాగ్ నెంబర్ వేసి అమలు చేశారని, అవి చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోపడ్డాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం చేనేత కార్మికుల పోరాట ఫలితంగా ఆ పథకాలను పునర్ ప్రారభింస్తామని ప్రకటన చేసినప్పటికీ, నేటికీ ప్రారంభించకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ, కార్మికులను అయోమయానికి గురించేస్తుందని విమర్శించ్చారు. ఇప్పటికే చేనేత శాఖ జిల్లా అధికారులు ఇంటింటికి తిరిగి జిల్లాలోని ప్రతి మగ్గాన్ని సర్వే చేశారని, కాని ప్రభుత్వం రీ సర్వే పేరుతో కాలయాపన చేస్తూ, అమలు చేయడంలో జాప్యం చేస్తుందని అన్నారు. చేనేత పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు

## ముందస్తుగా అంగన్వాడీ టీచర్లను అరెస్ట్ చేయడం సరైంది కాదు

మిర్యాలగూడ, మార్చి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఛలోహైద్రాబాద్ కార యక్రవ ూనికి వెళ్లకుండా ముం దస్తుగా అంగన్వాడీ టీచర్స్, యూనియన్ నాయ కులను పోలీస లుఅరెస్ట్చేయడం



సరైంది కాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి అన్నారు. మంగళవారం ముందస్తుగా అంగన్వాడీ టీచర్స్ను అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూమినీ అంగన్వాడీ టీచర్స్కు గత పదినెలలుగా వేతనాలు చెల్లించకపోయినా విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడ తునా ్నరన్నారు.మినీ అంగన్వాడీ టీచర్స్కు పధోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో సమ్మె విరమణ సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అరోపించారు. న్యాయమైన కోర్కెలతో అందోళన చేపట్టగా అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసినట్లు అరోపించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, హెల్పర్స్ (సిఐటియూ) యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి బొందు పార్వతి,మండల యూనియన్నాయకురాలు ప్రమీలలున్నారు.